# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 12, సెప్టెంబర్ 2023 16 పేజీలు




## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



2లో...

# తడిసి మోపెడు

వివరాలు 2లో..

- ముందస్తుగా అభ్యర్థుల ప్రకటన
- 3 నెలల ముందు నుంచే ఖర్చు
- రోజుకు రూ.లక్షలలో ఖర్చు
- వరుస పండుగలతో మరింత భారం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** అధికారపార్టీ అభ్యర్థుల పరిస్థితి అటు మింగలేక... కక్కలేక అన్నట్లుగా మారింది. తమకు టిక్కెట్ వచ్చిందని సంతోషించాలో... ముందస్తుగా టిక్కెట్ల కేటాయింపుతో మూడు నెలలపాటు ఖర్చును ఎలా తట్టుకోవాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. దీనికితోడు ఉమ్మడి జిల్లాలో సిట్టింగ్‌లకే మళ్లీ టికెట్లు కేటాయించడంతో అసమ్మతి బాగానే కనిపిస్తుంది. అయితే అసమ్మతి నేతలను దారిలోకి తెచ్చుకునే బాధ్యతను అభ్యర్థుల మీదే బిఆర్ఎస్ అధిష్టానం పెట్టడం వారికి మరింత భారంగా మారింది. మూడు నెలలపాటు అందరినీ ఎలా మేనేజ్ చేయాలా అని వారు ఆందోళనకు గురవుతున్నారు.



# తీగల వంతెనపై ఫ్లాష్‌మాబ్

2లో...



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈనెల జరగబోతున్న వినాయక చవితి ఉత్సవాలలో మట్టి గణపతులనే ప్రతిష్ఠించి పర్యావరణానికి హాని కలగకుండా జరుపుకోవాలని సద్దుద్దేశంలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన ఫ్లాష్‌మాబ్ ఆకట్టుకుంది. ఆదివారం కరీంనగర్ తీగల వంతెనపైన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఇప్పుడిప్పుడే నగర వాసుల్లో మార్పు మొదలైందని, ప్రతి ఒక్కరూ మట్టి గణపతులు ప్రతిష్ఠించేందుకు ముందుకు వస్తున్నారన్నారు.

## విద్యార్థులు క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం హర్షణీయం

16లో...



## మత సామరస్యంతో శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

### రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మత సామరస్యంతో, సహోదర భావంతో శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్ ఉన్ నబీల పండుగల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ 300 మంది పీస్ కమిటీ సభ్యులతో కమీషనరేట్‌లో తొలి పీస్ కమిటీ సమావేశం చేపట్టారు.

2లో...

# తీగల వంతెనపై ఫ్లాష్‌మాబ్




మొదటి పేజీ తరువాయి..

అలాగే నగరం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నదని, ఆది స్వరాష్ట్రంతోనే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రోజు రోజుకి పెరిగిపోతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలని. మట్టి గణపతులనే పూజించి పర్యావరణానికి మేలు జరిగేలా తమ కాలేజీ విద్యార్థినులు ప్రదర్శన ద్వారా వ్యక్తపరచారని తెలిపారు. సామాజిక స్పృహతో చేసే కార్యక్రమాలను తమ కాలేజీ విద్యార్థులు నగర సామాజిక ప్రజానీకానికి తెలియ జేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ కాలేజేస్ చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి, అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల లియో క్లబ్ అడ్వజర్ డాక్టర్ బి.మధు సుదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 22కు వాయిదా పడ్డ సింగరేణి కార్మిక సంఘాల సమావేశం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 22వ తేదీన సమావేశం నిర్వహించి, ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేయాలని సింగరేణి రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ సమక్షంలో నిర్ణయించారు. సోమవారం నాడు హైదరాబాద్‌లోని సెంట్రల్ కార్మిక శాఖ అధికారుల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గుర్తింపు సంఘం నాయకులు ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ఐదు జాతీయ సంఘాల ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షుడు ఎస్.నర్సింహ రెడ్డి, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, సిఐటియు అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు విప్లవ కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇతర సంఘాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. సింగరేణి పక్షాన డైరెక్టర్ పా బలరాం నాయక్ హాజరయ్యారు. 22వ తేదీన జరిగే సమావేశంలో అక్టోబర్ 28వ తేదీన ఎన్నికల నిర్వహణ కోసం షెడ్యూల్ ఖరారు చేయనున్నట్లు సమావేశంలో చర్చించి, నిర్ణయించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



మొదటి పేజీ తరువాయి..

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, పెద్దపల్లి ఆర్డీఓ మధు మోహన్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా అర్జీదారుని సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, ప్రజలు, తదితరులున్నారు.

# తడిసి మోపెడు

మొదటి పేజీ తరువాయి..

మూడు నెలల ముందుగానే ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో చుక్కలు కనిపిస్తున్నాయి. ఆ పార్టీ అభ్యర్థులందరికీ రోజువారీ ఖర్చు తడిసిమోపెడు కావడమే దానికి కారణం. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అధికార పార్టీ ముందుగానే అభ్యర్థులను ఖరారు చేసింది. ఉమ్మడి జిల్లాలో అన్ని స్థానాలను సిట్టింగ్‌లకే కేటాయించింది. నియోజకవర్గాలకు టికెట్లు ఖరారు చేయడంతో అభ్యర్థులంతా తమ నియోజకవర్గాలలో ప్రచారం మొదలు పెట్టాలని, ప్రతిరోజు ప్రజలలోనే ఉండాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. అలాగే అసమ్మతి నేతలను బుజ్జగించి దారికి తెచ్చుకునే బాధ్యత కూడా అభ్యర్థులే తీసుకోవాలని సూచించింది. గ్రామ, మండల, నియోజకవర్గస్థాయి నేతలందరినీ కలుపుకుంటూ ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకత్వం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో టికెట్ ఖరారైన వారంతా క్షేత్రస్థాయికి వెళ్లి కేడర్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఇందుకోసం రోజు రూ.లక్షలలో ఖర్చు పెడుతున్నారు. నియోజకవర్గాలలో రోజువారీ షెడ్యూల్ వేసుకొని పార్టీ అనుబంధ సంఘాలనేతలు, సభ్యులతోపాటు కుల సంఘాలు, యువజన సంఘాలు, కాలనీ అసోసియేషన్స్‌తో సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీంతో కొందరు నేతలకు భారీగానే వ్యయమవుతుంది. నగర శివార్లలోని అభ్యర్థులకు రోజుకు సగటున రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఇవేకాక కుల సంఘాలకు భూములు కేటాయించి భవనాలు నిర్మించే కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నారు. బిజెపి, కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు ఆలయాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారు. ప్రభుత్వ నిధులకే కాకుండా వారు కూడా సొంతంగా నిధులు సమకూరుస్తున్నారు. అలాగే కాలనీ అసోసియేషన్స్ కోర్కెలు తీర్చేందుకు భారీగానే ఖర్చు చేస్తున్నారు. ఈ పరిస్థితి దాదాపు బిఆర్ఎస్ అభ్యర్థులందరు ఎదుర్కొంటున్నారు.

**వరుస పండుగలతో మరింత భారం..** పండుగల సీజన్ మొదలు కావడంతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చులు మరింత పెరుగుతున్నాయి. వరుసగా వచ్చే వినాయక చవితి, దసరా, దీపావళి పండుగ ఖర్చులపై లోలోన ఆందోళన చెందుతున్నారు. వినాయకచవితి పండుగకు గ్రామాలు, పట్టణప్రాంతాలలో ఇప్పటికే చందాలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ అభ్యర్థులంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలు కావడంతో చందాల తీవ్రత వీరికి ఎక్కువగా ఉంది. కాలనీలు, గ్రామాలలో గణేష్ విగ్రహ కార్యక్రమాల ఏర్పాటు కోసం రూ.వేలల్లో చందాలు అడుగుతున్నారు. దీని తర్వాత ఎని కల కంటే ముందుగా దసరా, దీపావళి పండుగలు కూడారానుండటంతో ఖర్చులు మరింత పెరగనున్నాయి.

అసమ్మతి నేతల బుజ్జగింపులు.. ఉమ్మడి జిల్లాలతో దాదాపు సిట్టింగ్‌లందరికీ మళ్లీ టికెట్లు ఇవ్వడంతో పార్టీ నాయకత్వంపై ద్వితీయశ్రేణి నేతలు అసంతృప్తిగా ఉన్నారు. ఇందులో టికెట్ ఆశించి భంగపడిన నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అయితే ఇందులో ఎక్కువ మంది నేతలు తమ అసంతృప్తిని బయటకు వ్యక్తం చేయకుండా ఏదో సాకుతో పార్టీ కార్యక్రమాలకు దుమ్మా కొడుతున్నారు. వీరినందరినీ దారికి తెప్పుకోవడం అభ్యర్థులకు సవాల్‌గా మారింది. టికెట్ ఆశించి భంగపడిన సీనియర్ నేతలను కలిసి వారిని బుజ్జగించే బాధ్యతను పార్టీ అధిష్ఠానం అభ్యర్థులపైనే పెట్టింది. ఒకవేళ దారికి రాకుంటే తాము చూసుకుంటామని చెపుతుంది. నియోజకవర్గంలో అసమ్మతి నేతల జాబితాలను కూడా పంపాలని పార్టీ నాయకత్వం ఆదేశించింది. పార్టీ నేతల నుంచే కాకుండా నిఘావర్గాల ద్వారా కూడా బిఆర్ఎస్ అధినాయకత్వం అసమ్మతి నేతల వివరాలు సేకరించి అభ్యర్థులకు పంపి వారిని దారిలోకి తెచ్చుకోవాలని ఆదేశించింది. ఇలా పార్టీ ఆదేశాల ప్రకారం ఎప్పటికప్పుడు అసమ్మతి వివరాలు తెలుసుకొని వారిని దారిలోకి తెచ్చుకునేందుకు అభ్యర్థులు చేతినుండి భారీగానే ఖర్చు పెట్టుకోవలసి వస్తుంది.

# మత సామరస్యంతో శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

మొదటి పేజీ తరువాయి..




ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నూతన పోలీస్ కమీషనరేట్ భవనం ప్రారంభోత్సవం తరువాత మొదటిసారిగా ప్రతీ పండుగ ప్రశాంత వాతావరణంలో అందరూ శాంతియుతంగా జరుపుకోవాలని అనే మంచి ఉద్దేశ్యంతో అన్ని మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశంకు అని మతాల పెద్దలు చాలా ఆక్టివ్‌గా పాల్గొన్నారని, ఇప్పటి నుంచి ప్రతీ సంవత్సరం ప్రతీ పండుగ శాంతియుత వాతావరణంలో జరిగేలా పీస్ కమిటీ సమావేశాలు పండుగల సమయంలో కాకుండా తరచూగా నిర్వహించే సాంస్కృతి కొనసాగుతుందని, అందరితో మంచి సత్సంబంధాలు కొనసాగించే విధంగా ఉంటుందని ఈ సమావేశాలలో మహిళలను కూడా భాగస్వామ్యం చేయాలని సిపి సూచించారు.

# హనుమాన్ నగర్‌గా మారిన సాకరాసికుంట

## అభివృద్ధి కమిటీ సూచన మేరకు స్పందించిన ఎమ్మెల్యే

**వరంగల్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని సాకరాశికుంటను పేరు మారుస్తూ హనుమాన్ నగర్‌గా నామకరణ చేస్తున్న సందర్భంగా అభివృద్ధి కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్ ఈ కార్యక్రమానికి హాజరై అభివృద్ధి కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాకరాశికుంట ప్రాంతాన్ని హనుమాన్ నగర్‌గా మార్చడం పట్ల హనుమాన్ నగర్ వరద ముంపుకు గురి కాకుండా చర్యలు చేపట్టబం జరిగిందని అన్నారు. డ్రైనేజ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి రాబోవు వర్షాకాలంలోపు ఈ ప్రాంతాన్ని గొప్పగా మార్చుతానని హామీ ఇచ్చారు. డివిజన్లలోని అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం జరిగిందని అభివృద్ధిలో వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ముందంజలో ఉంచుతున్నామని రాబోవు రోజుల్లో కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాది దొరికేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. హనుమాన్ నగర్ అభివృద్ధి కమిటీ కమ్యూనిటీ హాల్ కు 10 లక్షల రూపాయలు కేటాయిస్తు అభివృద్ధికి తాను సహకరిస్తానని రాబోవు ఎన్నికల్లో తనకి అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సిద్ధం రాజు, ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ పెద్దలు హాజరయ్యారు.

# సమ్మెలో పాల్గొన్న అంగన్వాడి టీచర్లు అయాలు

## అంగన్వాడి టీచర్లను పర్మినెంట్ చెయ్యాలని డిమాండ్

## టీచర్లకు 26 వేల కనీస వేతనం అమలు చెయ్యాలి

**ఎల్లంతుర్తి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సోమవారం నండి నిరవధిక సమ్మెను జయప్రదం చేయుటకు టీచర్లు కంకణం కట్టు కున్నామని మా డిమాండ్లను వెంటనే అమలు చేయాలని సిఐటియుసి. ఎఐటియు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ జయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఐసిడిఎస్ ప్రారంభించి 48 సంవత్సరాలు అవుతుందని రానున్న రెండు సంవత్సరాల అర్ధ దశబ్ది ఉత్సవాలు జరుపుకొనుటకు సిద్ధంగా ఉన్నామని అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఉద్యమ సమయములో అనేక పోరాటాలు చేశామని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం ప్రకటించిందని దీంతో రాష్ట్ర అంగన్వాడి ఉద్యోగులు తీవ్ర నిరాశతో చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని తమిళనాడు కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు ఇతర రాష్ట్రాలలో ఉద్యోగ భద్రత సరైన వేతనం ఇస్తున్నారని కేరళ అస్సాం గత రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ పండుగ బోనస్ కల్పించిందని అన్నారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్నా సమ్మెలో సిఐటియు ఏఐటియుసి డిఆర్టియు సంఘాల జాయింట్ సమావేశంలో ఆగస్టు 12న హైదరాబాద్ లో సమావేశం జరిగిందని అన్నారు. అంగన్వాడీలకు 26 వేల కనీస జీతం రెండు లక్షల ప్రమాద బీమా ఆసరా పెన్షన్ 10లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎఐటియుసి సంఘాల జేఏసీ సభ్యులు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**- అబ్భివృద్ధిపనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచన**

**తిమ్మాపూర్.ప్రభాత వార్త:**

మండల పరిషత్ కార్యలయంలో ఎంపీపీ కేతిరెడ్డి వనిత అద్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం సోమవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.చేయాలని గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం ఖర్చు చేస్తుందన్నారు. అదికారులు ప్రజా ప్రతినిదులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. పెండింగ్‌బిల్లులు అతి త్వరలో మంజూర్ చేస్తామని తెలిపారు. తిమ్మాపూర్ మండలం జాతీయ స్దాయిలో ఆవార్డు రావడంలో భాగస్వాములైనా అధికారులు,ప్రజాప్రతినిదులకు శుభాకాంక్షలు తెలిపారు.రాన్ను రోజుల్లో ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పని చేసి సీఎం కేసీఆర్ కు కానుకగా ఉవ్వాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతిరెడ్డి



వనితా దేవేందర్ రెడ్డి,ఎంపీడిఓ రవిందర్ రెడ్డి,ఎమ్మార్వో కోడం కనుకయ్య,వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,అధికారులు సర్పంచ్‌లు, ఎంపిటీసీలుప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండో విడత గొర్రెలను పంపిణీ చేసిన ఎంపిపి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో రెండో విడత కింద 12 యూనిట్లను లబ్ధిదారులకు గొర్రెలను సోమవారం ఒక్క యూనిట్ ఒకరికి 21 గొర్రెలు లబ్ధిదారులకు ఎంపిపి కునారపు రేణుకాదేవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం కేసీఆర్ గొల్ల కురుమల అభివృద్ధి ధ్యేయంగా వారికి రెండో విడత కింద 12 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నారని, పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ముందుంచిన ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, జిల్లా పశువైధ్యాధికారి కె. రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, మండల పశువైధ్యాధికారి కె. కుమారస్వామి, ఉప సర్పంచ్ తీర్ధాల కుమార్, యాదవ సంఘం నాయకులు వంగ రాయమల్లు, గుండవేని బక్కయ్య, బండి సదానందం, వంగ అనిల్, కొంగరి కుమార్, మేకల సదానందం, లబ్ధిదారులు గోపాల మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**- జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్**

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**

అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్ అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయం ఆవరణలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్ స్మరణార్థం ప్రతీ సంవత్సరం అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. అటవీ అధికారులు తమ ప్రాణాలను లెక్కచేయకుడా కలప స్మగ్లర్లతో తీవ్ర వాదులతో పోరాటం చేసి, వారు చేసిన దాడులలో ప్రాణాలు కోల్పోయిన అటవీ శాఖ అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి సేవలను గుర్తు చేశారు. ఇప్పటి వరకు 3 దశాబ్దాలలో దాదాపు 30 మంది అటవీ అధికారులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అధిక మంది కలప స్మగ్గింగ్ కాంట్రాక్టర్ల చేతితో అమరులైననూ కొందరు వన్యప్రాణుల బారి నుండి, మరి కొందరు నక్సలైట్ల దాడులతో ప్రాణాలు వదిలారని తెలిపారు. ఏది ఏమైనా అడవుల సంరక్షణ తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ప్రతీ ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. సిబ్బంది వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అడవుల సంరక్షణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పలకొండ, కార్యాలయ స్బింది కిర్తిపాల్, జిల్లా , డివిజన్‌కు చెందిన అటవీ శాఖ సిబ్బంది, ఆసిఫాబాద్ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మ దహనం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిజెపి పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో తమిళనాడు మంత్రి,ముఖ్యమంత్రి కుమారుడు ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ హిందువులపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉదయనిదిని వెంటనే బర్తరఫ్ చేయాలని,సనాతన ధర్మం అనేది హిందూ జీవన విధానాన్ని సూచిస్తుందని,హిందువులను కించపరిచే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి,జిల్లాకోశాదికారి దశరథ్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి జింపర్తి దివాకర్,మండల అధ్యక్షులు మెట్‌పల్లి బొట్ల రమేష్,పెగడపల్లి అధ్యక్షులు కొమురవెల్లి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్,అసెంబ్లీ కన్వీనర్‌లు చిలుకమర్రి మదన్మోహన్,కస్తూరి సత్యం,సుఖేంధర్‌గౌడ్,జిల్లా ప్రధానకార్యదర్శి రాగిల సత్యనారాయణ,బిజెవైయం అధ్యక్షులు రెంటల్ జగదీష్,ఓబిసి మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్,మీడియా కన్వీనర్ జున్ను రాజేంధర్,జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి కేత వెంకటరమణ,జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు లక్ష్మినారాయణ,పట్టణ మండల అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,నలువాల తిరుపతి,గడ్డం రాంరెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి,ఆముద రాజు,ఉపాధ్యాక్షులు పవన్‌సింగ్,బిజెవైయం కార్యదర్శి మెరుగు ఉమేష్,మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రాజేశ్వరి,మమత,సీనియర్ నాయకులు పిల్లి బాలకృష్ణ,పులి శ్రీధర్‌మనోహర్‌రెడ్డి,విజయ్‌కుమార్, చంద్రశేఖర్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాణా దివస్ సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్సై మహేష్**

**-నేడు గంభీరావుపేటలో రాణా దివస్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం నిర్వహించ తలపెట్టిన రాణా దివస్‌ను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై మహేష్ పిలుపునిచ్చారు. ఉదయం 10.30 గంటల నుండి జిల్లా ఎస్పీ పోలీస్‌స్టేషన్‌లో అందుబాటులో ఉంటారని మండల పరిధిలోని గ్రామాల ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరిస్తారని తెలిపారు. మండలంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను, గ్రామాల్లోని సమస్యలను చట్టపరంగా పరిష్కరించుకోవాలన్నారు. ఇట్టి అవకాశాన్ని మండలంలోని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## ఎన్నికల నియమావళిపై అవగాహన సదస్సు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**- సిఐ సదన్ కుమార్**

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని ఎఎంఆర్ గార్డెన్స్‌లో పోలీసు, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల రూరల్ సిఐ సదన్‌కుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా వాడకం పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరి మనోభావాలను, వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా సందేశాలు పంపవద్దని, ఈ విషయంలో గ్రూప్ అడ్మిన్లు సైతం జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంటుందని, ఎన్నికల నియమ, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే ఇండియన్ పీనల్ కోడ్, ప్రజంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. తహాశీల్దార్ గణేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క పౌరుడికి స్వచ్ఛందంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఇవ్వాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు ఇప్పటికే ఎలక్షన్ కమీషన్ మొదలు పెట్టిందని, తుది ఓటరు జాబితా పబ్లిష్ అయ్యాక నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి ఎలక్షన్‌కౌంటింగ్ ముగిసే వరకు ఎన్నికల నియమావళికి అందరూ కట్టుబడి ఉండేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్, ఎంపిడిఓ రమాదేవి, డిస్ట్రిక్ట్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ ఉపేందర్, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవితం పై విరక్తి చెంది వ్యక్తి మృతి

ఓదెల, ప్రభాత వార్త:

కర్కా అనంత రెడ్డి అనే వ్యక్తి జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..... గోపరపల్లి గ్రామానికి చెందిన కర్కా అనంత రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అనంత రెడ్డి కొంత కాలంగా ఆస్తమా, బిపి, షుగర్ వ్యాధులతో బాధపడుతూ, ఎంతకు తగ్గకపోవడంతో జీవితం పై విరక్తి చెంది ఈనెల 11న ఉదయం తన ఇంటి వద్ద గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా సోమవారం ఉదయం చనిపోయాడని భార్య కర్క సూర్యమ్మ తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెరట్లో గంజాయి మొక్క పెంచిన వ్యక్తి అరెస్ట్

ముస్తాబాద్, ప్రభాతవార్త.



పట్టణానికి చెందిన చేను అలియాస్ పూసాల మహేష్ అనే వ్యక్తి తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతున్నాడనే సమాచారం మేరకు పోలీసులు తన ఇంటి వద్ద తనిఖీ చేయగా, ఒక గంజాయి మొక్కను గుర్తించడం జరిగిందని ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఈ విషయాన్ని వెంటనే తహాశీల్దార్ గణేష్ దృష్టికి తీసుకెళ్లి పంచనామా నిర్వహించి, గంజాయి మొక్కను స్వాధీన పరుచుకొని పూసాల మహేష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు.

# డిమాండ్ల సాధించే వరకు ఉద్యమం చేస్తాం

**- రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి**

**-డిమాండ్ల సాధనకై అంగన్‌వాడీల నిరసన**

కోరుట్ల, ప్రభాతవార్త



అంగన్‌వాడీ న్యాయబద్దమైన డిమాండ్లను పరిష్కరించేత వరకు ఉద్యమం చేస్తామని అంగన్‌వాడీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ ్ర జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో తమ కనీస హక్కుల కోసం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు, హెల్పర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. పెన్షన్లు, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, రిటైర్‌ఎంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, హెల్పర్స్‌కు రూ. 5లక్షలు చెల్లించాలన్నారు. ప్రమాదబీమా సౌకర్యంతో పాటూ అంగన్‌వాడీ సెంటర్ల మౌళిక సదుపాయాలు మెరుగు పరుచాలన్నారు. హక్కుల కోసం నిరవధిక సమ్మెకు దిగిన తక్షణమే పై అధికారులు బెదిరింపులకు పాల్పడుతూ సెంటర్ల తాళాలు పగలగొట్టి నడిపే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు హిమగిరి, భాగ్య, సునీత, వనిత, రాజమణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## నిరసన ర్యాలీకి తరలిన ముదిరాజ్‌లు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




ముదిరాజ్ హక్కుల సాధన కోసం చేపట్టిన ఛలో జగిత్యాల కార్యక్రమానికి జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షుడు ఉరుమడ్ల చరన్ ఆధ్వర్యంలో ముదిరాజ్ నాయకులు కోరుట్లను నుండి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60లక్షల మంది జనబా ఉన్న ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్టు కేటాయించకపోవడంపై, బీసీ-డీ నుండి బీసీ-ఏకు మార్చాలని, 18సంవత్సరాలు నిండిన మత్స్య కార్మిక శాఖలో సభ్యత్వాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లచ్చయ్య, శేఖర్, అజయ్, రాజు, వెంకటేష్, భూంసాయిలు, వంశీ, సత్తయ్యలతో పాటూ పెద్ద సంఖ్యలో ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, ఏజెన్సీ వ్యవస్థ రద్దు పరిచి రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం ఇటీవల మృతి చెందిన హోంగార్డ్ రవీందర్‌కు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చదవడం విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండే అలవాటుగా మారాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

విద్యార్థులకు చదవడం ప్రాథమిక స్థాయి నుండే ఒక అలవాటుగా మారాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ, రూమ్ టూ రీడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని 15 మండలాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తొలిమెట్టు అమలులో పఠనం చాలా ముఖ్యమైందని రూం టు రీడ్ అందించినటువంటి గ్రంథాలయ పుస్తకాలను కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో వినియోగించుకోవాలన్నారు.

## మిగిలిపోయిన అన్నం అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని వేములవాడ రోడ్‌లో ఆడెపు ప్రభాకర్ -లత నూతన గృహ ప్రవేశం జరిగింది. ఈ ఫంక్షన్‌లో అన్నం, కూరలు మిగిలిపోగా, సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న నాగరాజు అట్టి అన్నం, కూరలను పట్టణంలోని నిరుపేద కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ నాయకులు నీలి షణ్ముఖ, అయిండ్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని కలిగోట గ్రామంలో ఇటీవల మరణించిన ఆర్మూర్ హుస్సేన్ కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్ దారవత్ సరోజసీతారాం, ఎంపీటీసీ దేవేంద్రగంగారెడ్డి, కాటిపెల్లి అశోక్‌రెడ్డి, పుండ్ర శ్రీనివాస్‌రెడ్డి, చిన్నారెడ్డి, లింగయ్య, దశరథం, ఎల్లయ్య, మునీర్, నర్సయ్య తదితరులున్నారు.

## 317 జీవోను రద్దు చేయాలని వినతిపత్రం అందజేత

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

317జీవోను రద్దు చేయాలని కోరుతూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా డీఈడి, బీఈడి నిరుద్యోగ అభ్యర్థులు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావిశ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా డీఎస్సీ పేరుతో 2017-18లో నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామంటూ ఆసిఫాబాద్ జిల్లాకి 500 పైగా ఖాళీలు ఉన్నప్పటికి 317 జీవో పేరిట ఉమ్మడి జిల్లాల వారిగా పోస్టులు విడుదల చేసి కేవలం ఈ ప్రాంత నిరుద్యోగులకు 54 మందికే అవకాశం కల్పించి అన్యాయం చేయడం జరిగిందని తిరిగి దాదాపు రాష్ట్రంలోని 25 వేలకు పైగా ఖాళీలు ఉన్నప్పటికి కేవలం 5 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం , 200 రూపాయల అప్లికేషన్ చార్జి ఉన్నప్పటికి 1000 చేస్తూ నిరుద్యోగులకు ఆర్థిక భారాన్ని పెంచారని వెంటనే 317 జీవోను రద్దు చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని, ప్రమోషన్లు ఇచ్చి ఖాళీగా ఉన్న పోస్టులను మొత్తాన్ని వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# కోరుట్ల వార్త

## గాంధీరోడ్ ప్రజలను కలిసిన సరోజన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని గాంధీరోడ్ ప్రాంతంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజన ప్రజలను కలిసి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ముందగా స్థానిక శ్రీవేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సారి ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా తన కొడుకు ఎన్నికల బరిలో ఉంటున్నారని, తన కొడుకును ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల డిమాండ్లను నెరవేర్చాలి

కోరుట్ల, ప్రభాతవార్త



అంగన్‌వాడీ ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం పోరాటం చేస్తున్నారని, వారి డిమాండ్ల ప్రభుత్వ విస్మరించడం సరికాదని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కల్లోలంలో ప్రాణాలకు తెగించి, సేవ చేసిన అంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో తమ కనీస హక్కుల కోసం నిరవధిక సమ్మె చేపట్టగా, సంఘీభావం తెలిపామన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థినికి ఆర్థికసాయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఏసుకొనిగుట్ట ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబ ఎగుళ్ల మురళి-లక్ష్మీ కూతురు పాలిటెక్నిక్ చదువుతుంది. పరీక్ష ఫీజు చెల్లించే స్థితిలో లేకపోవడంతో ఈ పరిస్థితిని లయన్స్ క్లబ్ సెక్రటరీ కుందారపు మహేందర్‌కు సంప్రదించారు. విషయం తెలిసిన క్లబ్ సభ్యుడు మామిడి మణికంఠ ఫీజు నిమిత్తం రూ. 5వేల 5వందలు విద్యార్థినీ తల్లిద ండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కోశాధికారులు వనపర్తి చంద్రమోహన్, కొండబత్తిని అనంతకృష్ణప్రసాద్, సీనియర్ నాయకులు పోతని ప్రవీణ్‌కుమార్, మంచాల జగన్, మామిడి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పోలీసుల పాత్ర చాలా కీలకం

**-ఎన్నికల నియమావళిపై అధికారులు,సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజా స్వామ్య బద్దంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిం చాలని ఎన్నికలు నిర్వహణలో పోలీస్‌ల పాత్ర చాలా కీలకమైందని జిల్లా ఎస్పీ భాస్కర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రాబోవు రాష్ట్ర శాసనసభఎన్నికల నియమావళి,ఎన్ని కలకు సంబందించి పోలీస్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి ,అసిస్టెంట్ ప్రొఫెసర్ చే శిక్షణ కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియం త్రణలో పర్యవేక్షణ,క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని సూచించారు.జగిత్యాల జిల్లాలో 5 నియోజకవర్గాల పరిధిలో ఉండటం జరిగిందని ఇప్పటికే ఎన్నికల విధులకు సంబంధించి పోలీస్ సెక్టార్ అదికారులను నియమించడం జరిగిందని ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎన్నికలను ఎటు వంటి పొరపాట్లు జరుగ కుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నిక లకు సంబం ధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని,ఒకటికి రెండు సార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయా లని తెలిపారు.పోలీస్ అధి కారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా, సమస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకుముందు ఎలక్షన్స్ సమయంలో సమస్య లను సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఏర్పాటు



చేయాలని చెప్పారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారిం చాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికల నియ మావళిపై పోలీస్ అధికారులకు అవగాహన కలిగించిన మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతిను సన్మానించి, ప్రశంసపత్రాన్ని అంద జేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, డిఎస్పీలు రవీంధ్రకుమార్, వెంకట స్వామి, రవీంధ్రరెడ్డి,రఘుచందర్,డివి రంగారెడ్డి, ఎస్బి,సిసిఎస్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# అంబారిపేట్‌లో మాలల ఐక్యవేదిక ఆత్మీయ సమ్మేళనం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట్ గ్రామంలో మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మండల శాఖ అధ్యక్షులు రెడ్డి మల్ల తిరుపతి మాట్లాడుతూ మనమంతా కలిసి మాల కుల అభివృద్ధి కొరకు కృషి చేయాలని,డా.బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను తూచా తప్పకుండా అనుసరించాలని ఆయన తెలిపారు.మండల ఉపాద్యాక్షుడు బంద్ర గంగాధర్ మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్దంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించి,దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో మాలలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు మాలలంతా ఐకమత్యంతో ఎదుర్కొని రాబోయే రోజుల్లో మాలల వ్యతిరేకులు అందరికీ తగిన గుణపాఠం చెబు దామని,ఆ దిశగా మనమంతా ముందుకు సాగాలని,ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని మాలల సమస్యలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలం గాణ రాష్ట్రమాలల ఐక్యవేదిక గ్రామ శాఖ అధ్యక్షుడు జువ్వ లక్ష్మణ్,మండల సంయుక్త కార్యదర్శి కేడం విజయ్‌కుమార్,నాయకులు మేకల లక్ష్మణ్,జువ్వ



శ్రీనివాస్,జువ్వ లక్ష్మణ్, నిమ్మ పోచయ్య,కెడం చంద్రయ్య,గుమ్మడి వినోద్‌లతో పాటు మాల సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# సర్పంచ్- ఉపసర్పంచ్‌ల ఏకపక్ష నిర్ణయాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

కొడిమ్యాల,ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీలోని గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని 8 మంది వార్డు మెంబర్లు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ వార్డు మెంబర్లకు సమాచారం లేకుండానే నిధులు దుర్వినియోగం చేయడం,గ్రామంలోని నూతన ఇంటి నిర్మాణం అనుమతులు,ఓపెన్ ప్లాట్‌లకు నియమనిబంధనలు పాటించకుండా ఏకపక్షంగా ఇంటి నెంబర్ నమోదు చేయడం,గ్రామ పంచాయతీలో వీధిలైట్లు,వస్తువుల స్టోర్ రూమ్ రికార్డు నమోదు చేయకపోవడం,మల్టీ పర్పస్ వర్కర్ విషయంలో గ్రామ పంచాయతీలో పనిచేయని, కనిపిం చని,వ్యక్తుల పేరుతో జీతాలు ఇవ్వడం,గ్రామ పంచాయతీ ట్రాక్టర్,ట్యాంకర్ సొంత పనులకు వాడుకొని దానికి సంబంధించిన ఇంధన బిల్లులు గ్రామ పంచాయతీ నుండి ఇవ్వడం,గ్రామంలో పారిశుద్య పనులు సక్రమంగా నిర్వహించకపోవడం,పలు విషయాలపై గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదికారులను కోరడం జరిగింది.ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు గోగూరి తిరుపతిరెడ్డి,గంగాధర సురేష్,జంతువుల లావణ్య,జీడిగె కావ్యశ్రీ,మందల గోపాల్‌రెడ్డి,మానపాటి కనకవ్వ,పీసరి శిరీష,మొగిలి మల్లేశం ఉన్నారు.

# ఎమ్మెల్యేను ని కలిసిన తెలంగాణ సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.తెలంగాణ సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్దతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పించి,వేతన పేస్కేల్ అమలు చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బర్ల నారాయణ,జనరల్ సెక్రెటరీ కుడుకల రవీంధర్,గౌరవాధ్యక్షులు అనుమల్ల శ్రీనివాస్,ట్రెజరీ రవి, ఉపాధ్యాక్షులు రమేష్,అంజయ్య,శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఆయాల, టీచర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వారి సమస్యల పరిష్కారానికి చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి.వెంట జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్‌కుమార్,జగిత్యాల రూరల్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి,గంగరాజం,నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

# అర్హత గల ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులను ఓపెన్ మెరిట్‌లో అవకాశం ఇవ్వాలి

**-ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్స్‌లలో ఓపెన్ మెరిట్‌కు అర్హత ఉన్న ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలి.సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ఓపెన్ మెరిట్‌లోకి అందరూ అభ్యర్థులు అర్హులేనని చెప్పింది.2003లో జీవో నెంబర్ 5 ద్వారా ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ ప్రవేశపెట్టడం జరిగింది. ఓపెన్‌కు అవకాశమున్న అభ్యర్థులకు ఇవ్వకపోవడం వలన ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు తీవ్ర నష్టపోతున్నారు.అదే విధంగా బదిలీల్లో అందరికీ ఒకే విధమైన పాయింట్స్ వచ్చినప్పుడు పుట్టినతేది ఆధారంగా సీనియారిటీ తీసుకోవాలని అన్నారు.ఎడాక్యూటీని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,ప్రధాన కార్యదర్శి నిలేటి ఎల్లయ్య,గోవింద్ నాయక్,గణేష్‌లు విజ్ఞప్తి చేశారు.

# ఎల్‌ఎండి పోలీస్ స్టేషన్ వద్ద ఆశ కార్యకర్తల అరెస్టు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలానికి చెందిన ఆశా వర్కర్లు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని,పేస్కేల్ రూ.18 వేలు వర్తింపజేయాలని, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్‌తో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ సమీపంలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా చేసేందుకు వెళుతున్న ఆశా వర్కర్లును కరీంనగర్ దాటాక ఎల్‌ఎండి వద్ద పోలీసులు అరెస్టు చేశారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ధర్నా చేసి నిరసన తెలియజేయడానికి వెళితే అక్రమంగా మమ్మల్ని అరెస్టు చేయడం ప్రజాస్వామికమని ఆశా వర్కర్లు వాపోయారు.ఆశా వర్కర్లు దేవి సరస్వతి,విమల,జాడి లక్ష్మి,బంద్ర జమున,సలాది లక్ష్మి,సుజాత,దొనకొండ నర్మద,రాజేశ్వరి,గుమ్మడి విజయ,స్వప్న,కవిత,జ్యోతి,మమతలతో పాటు మొత్తం 22 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఇబ్రహీం భార్య జరినా (55) సోమవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట బీర్‌పూర్ ఎంపిపి మసర్తి రమేష్,కొల్వాయి సింగిల్ విండో చైర్మన్ నవీన్,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సరళ,నాయకులు,రామచంద్రారెడ్డి,ఆకుల రాజిరెడ్డి,జితేందర్‌రెడ్డి, ప్రసాద గౌడ్,ఆనంద్‌రెడ్డి,నర్సింహారెడ్డి,అసాది రాజం,బేర మహేష్ తదితరులు ఉన్నారు.

# క్రీడల్లో రాణించి తెలంగాణ రాష్ట్రంకు ప్రత్యేకత తీసుకురావాలి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



విద్యార్థులు క్రీడల్లో రాణించి తెలంగాణ రాష్ట్రంకు ప్రత్యేకత తీసుకవచ్చి రాష్ట్ర స్థాయిలోనే కాకుండా భారతదేశ స్థాయిలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు విదేశాల్లో కూడా తీసు కెళ్ళాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ మిని స్టేడియంలో జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా స్థాయి పోటీలను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్లు అందజేవారు. ఈ మేరకు జిల్లా అథ్లెటిక్స్ జనరల్ సెక్రటరి ముత్తయ్యరెడ్డి మాట్లాడుతూ ఇట్టి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్లు అందజేస్తామని అలాగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని క్రీడాకారులకు ఎలాంటి సౌకర్యం కావాలన్న అన్ని సౌకర్యాలు కోరుట్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాణవేని సుజాత సత్యనారాయణ, జిల్లా జనరల్ సెక్రటరి ముత్తయ్యరెడ్డి, అథ్లెటిక్స్ సభ్యులు కొమురయ్య, కార్తీక్, ఉపాధ్యక్షుడు అంజయ్య, రాందాస్, అల్‌రౌండర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించి ధర్మాన్ని రక్షించాలి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించి ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మెట్‌పల్లి గ్రామ దేవత పోలేరమ్మ దేవాలయంలోని అమ్మ వారికి స్వర్ణకార సంఘం సభ్యులు తయారు చేసిన నూతన వెండి అభరణాలు సోమవారం అలంకరణ ఉత్సవ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు–సరోజన దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి స్వర్ణకార సంఘం సభ్యులు శాలువతో ఘనంగా సన్మానం చేసి మంగళహారతులు, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వర్ణకారులు నిర్వహించిన అభరణ మహోత్సవంలో భాగంగా తయారు చేసిన వస్తువులను నెత్తిన ఎత్తుకుని ఆలయం చుట్టూ ప్రదిక్షణలు చేసి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయగా పురోహితుడు ఆశీర్వాదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి సభ్యులతో కలిసి వినతి పత్రం ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే తరాలకు హిందూ సంస్కృతి సాంప్రదాయాల విలువలు



తెలియజేయాలన్నారు. చేతి వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలను అందజేసి ప్రోత్సాహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, నాయకులు , స్వర్ణకార సంఘ సభ్యులు, తదితరులుపాల్గొన్నారు.

## జిల్లా మహిళ సాధికారత టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :




జిల్లా సాధికారత టీం ఆధ్వర్యంలో పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల, నరే ంద్ర డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం మహిళల ఆర్థికాభివృద్ధికి, స్కిల్ డెవలప్‌మెంట్‌పై, మహిళల హక్కులు, అధికారాలపై, మహిళల సాధికారత కోసం ఎలా పాటుపడాలో వివరించి అవగాహన కల్పించారు. అలాగే మహిళలపై జరిగే హింస, వాటి పరిష్కారం గురించి వివరించారు. ట్రోల్ ఫ్రీ నెంబర్ గురించి తెలిపి బేచి బచావో బేటి పడావో స్కీమ్ గురించి వివరించారు. అలాగే 18సం.లు నిండిన వారికి ఓటు హక్కు వినియోగం దాని ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌ఇడబ్ల్యు టీం సభ్యులు గౌతమి, హేమ శ్రీ, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మెట్‌పల్లి మాజీ జడ్పిటిసికి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీలో ఇటీవల చేరిన మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డిని బిజెపి, బిజెవైఎం శ్రేణులు సోమవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు కుడకుల రఘు, జాయింట్ కన్వీనర్ శంభోజి వివేక్, చెక్కల ప్రశాంత్, పుల్లూరి తిలక్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భారతీయ జనతా పార్టీయే అధికారంలోకి వస్తుంది

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటితో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీయే అధికారంలోకి వస్తుందని మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్‌లో గత ఎన్నికల్లో అనేక కార్యక్రమాలు చేపట్టి వచ్చిన ప్రతి ఎలక్షన్‌లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసానని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రతి అవసరానికి తనను వినియోగించుకుని తనకు సరైన గుర్తింపు ఇవ్వలేదని అవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో తనకైన పట్టును వినియోగించుకుని ప్రజలకు సేవలో ఉన్న తనను ఎలక్షన్‌లో వాడుకున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ పరిపాలన, ఎంపి అర్వింద్ అభివృద్ధిని చూసి బిజెపి స్వంత గూటిలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు సుఖేంధర్‌గౌడ్, సురబి నవీన్‌కుమార్, మర్రి పోచయ్య, బిజెవైఎం నాయకులు దొనికెల నవీన్, మంచాల శివ, రమేష్, తదితరుల పాల్గొన్నారు.

## కౌటాలలో షీటీం అవగాహన

కౌటాల ,ప్రభాతవార్త :

కౌటాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో షీటీం సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, మహిళలు, బలాఇకలపై జరుగుతున్న అత్యాచారాలు వాటి నుండి రక్షించుకోవాల్సిన సూత్రాలు, రక్షణ, ఆత్మ ధైర్యం, తదితరాలపై అవగాహన కల్పించారు. ఏఆర్‌ఎస్‌ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినిలు ఏదైనా సమస్య వస్తే 100కి లేదా 8712670565 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కానిస్టేబుల్‌లు రమాదేవి, సునిత, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త



## రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆద్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహరెడ్డి,వారితో పాటుగా అల్గునూర్ కు చెందిన కాల్వ మల్లేశం,నూస్తులాపూర్ కు చెందిన బుదారపు శ్రీనివాస్,నాయకులు దావు రాంరెడ్డి,కొత్తరాజిరెడ్డి,పర్లపల్లి నాయకులు సతీష్ రెడ్డి,తిరుపతి రెడ్డి,పర్శారాములు,చిన్న కొంరయ్య,శ్యాంసుందర్ రెడ్డిలతో పాటుగా 300 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో బారీ సంఖ్యలో చేరారు. ఈ సంద ర్బంగా పార్టీ కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, ఆశిశ్ పాష,తదితరుల పాల్గోన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల అందజేత

మల్లాపూర్ – ప్రభాతవార్త :




మండలంలోని వివిరావుపేట గ్రామంలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు వెంపల్లి సర్పంచ్ బిట్ల సరోజన తన స్వంత నిధులు రూ.10500లతో కొనుగోలు చేసిన క్రీడా దుస్తులను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట్ సర్పంచ్ జోగుల మమత రాజేష్, ఎంపిటిసిలు భూమి రాజేంధర్, సుజాత శ్రీనివాస్, ఎస్‌ఎంసి చైర్మెన్ తోట సుజాత మోహన్, ఉపసర్పంచ్‌లు రాజనర్సయ్య, రవి, పిఇటి రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల నిరవధిక దీక్షకు బిఎస్పీ మద్దతు

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :




పట్టణంలో అంగన్‌వాడీ టీచర్లు , ఆయాలు తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కారించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక దీక్షకు బహుజన సమాజ్ పార్టీ తరుపున జిల్లా అధ్యక్షుడు పుపా ్పల లింబాద్రి సోమవారం మద్దతు ప్రకటించారు. ఈ మేరకు బిఎస్పి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఉద్యోగాలను సిఎం కెసిఆర్ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలను పెంచాలని, ఉద్యోగ భద్రత కలి ్పంచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు భువనగిరి అమర్, బుడుత నవీన్, గొర్రె భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తుల ప్రోత్సాహానికి సిఎం కెసిఆర్ కృషి

**-ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కులవృత్తుల ప్రోత్సాహానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ కలశ పూజ కార్యక్రమంలో సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో కులవృత్తులతో పాటు అన్ని వర్గాలకు అబివృద్ధికై సిఎం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందే విధంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,ఎంపిటిసి సౌజన్యతిరుపతి,ఆరే రవి,నక్క హరీష్,దుంపల కరుణాకర్‌రెడ్డి,మెడపట్ల శేఖర్,గొల్లపల్లి రవి,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

**- ఎంపిపి బైరగోని లావణ్య**

చందుర్తి, ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం ఎంపిపి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి మౌళిక వసతుల కోసం కృషి చేస్తుందని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో మండలానికి ఆరు నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు కావడం జరిగిందని అన్నారు. దేశానికే ఆదర్శవంతంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అనంతపల్లి గ్రామానికి మండల పరిషత్ నిధుల ద్వారా ప్రాథమిక పాఠశాల మరమ్మత్తులు, హైమాస్ట్ లైట్లు, కురుమ సంఘానికి బోరు మోటారు, కల్వర్టుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐతం దేవేంద్ర, ఎంపిడిఓ రవీందర్, పంచాయతీ రాజ్ ఎఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆశవర్కర్‌లు,అంగన్వాడీ టీచర్స్‌ల డిమాండ్స్ పరిష్కరించాలి

**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని ఆశవర్కర్‌లు,అంగన్వాడీ టీచర్స్‌ల డిమాండ్స్ పరిష్కరించాలని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తా వద్ద ఆశవర్కర్,అంగన్వాడీ టీచర్స్ నిరాహార దీక్షకి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వీరి సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు.వారి వెంట టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్,దయ్యాల శంకర్,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గుండ మధు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ఉన్నారు.

## మత్స్య శాఖ సొసైటీలకు నేరుగా డబ్బులు అందజేయాలి

**- ముదిరాజ్ మండల అధ్యక్షుడు పప్పు చంద్రమౌళి**

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా నేరుగా మత్స్య శాఖ సొసైటీలకు డబ్బులు చెల్లించాలని ముత్తారం ముదిరాజ్ మండల అధ్యక్షుడు పప్పు చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు పద్ధతి ద్వారా చేప పిల్లలను పంపిణీ చేయడం వలన మత్స్యకారులకు నాసిరకం చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కాగా చెరువులో వేసిన చేప పిల్లలు అనారోగ్యంతో చనిపోతున్నాయని, దీంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అన్నం చంరదయ్య, మండల ప్రధాన కార్యదర్శి నరెడ్ల రమేష్, మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు నీరటి రవి, కుక్కల చందు, ముదిరాజ్ సంఘం పెద్దలుకందుల నరేష్, తూటి రఫీ, నరెడ్ల సదానందం, పెయ్యల శంకర, నరెడ్ల దేవేందర్ తదితరులున్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా

**-కాంగ్రెస్‌పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం రామకృష్టాపూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్‌పార్టీ పేరుతో,కాంగ్రెస్‌పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఒక్క సారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని,500 లకే సిలిండర్,మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం,పంటలకు గిట్టుబాటు ధర చెల్లిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు చిలివేరి నారాయణగౌడ్,బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కడారి మల్లేశం,గుడి మల్లికార్జున్‌రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి,పార్టీ నాయకులు రాఘవరెడ్డి,జామల్పూరి రాజేంధర్,ప్యాక్స్ డైరెక్టర్ నాగభూషణ్‌రెడ్డి,చంద్రమోహన్‌రెడ్డి,రవి,శ్రీనివాస్,నర్స య్య,మల్లయ్య,లింగయ్య,జితేంధర్‌రెడ్డి,లింగయ్య,దాసరి లక్ష్మణ్,సురేంధర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, శంకర్, అజయ్,గుడి రమణరెడ్డి,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## కనీస వేతనం అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని ఏఐటియుసి నాయకులు మల్లేశం అన్నారు.సోమవారం అర్‌డివో కార్యాలయం ఎదుట అంగన్‌వాడి కార్యకర్తలు నిరవధిక సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగుల వాలంటరీ రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు.ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు.సుప్రింకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్‌వాడి ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని అన్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లుకు 10లక్షలు,హెల్పర్లుకు 5లక్షలు చెల్లించాలని అన్నారు.అంగన్‌వాడి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు చందను, మమత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామిక చర్య

**-సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి అవునూరి దయాకర్‌రావు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామిక చర్య అని తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జి అవునూరి దయాకర్‌రావు అన్నారు. సోమవారం అంబెద్కర్ చౌరస్తాలో అంధ్రప్రదేశ్ సిఎం జగన్‌మోహ్మన్ దిష్టి బోమ్మ దగ్ధ దహన కార్యక్రమాన్ని పోలీస్‌లు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ రాజకీయ క్షక్షగా చంద్రబాబు అరెస్టు చేయడం జరిగిందని అన్నారు.ప్రజల నుండి ప్రజ అదరణతో చంద్రబాబు,లోకేష్ రావడంతో అక్రమ అరెస్టు చేయడం జరిగిందని అన్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్‌గా సంఘం వంశీ నియామకం

**- నియామకపు ఉత్తర్వులు అందజేత**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల అడవీ శ్రీరాంపూర్ గ్రామ సోషల్ మీడియా కన్వీనర్‌గా సంఘం వం శీని నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు సోమవారం ఆయనకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిలాల ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య తదితరులున్నారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచాలి

**- జనాభా ప్రతిపాదికన అవకాశం ఇవ్వాలి**
**- ముదిరాజులను బీసీ-డి లోంచి బీసీ-ఏ లోకి మార్చాలి**
**- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జనాభా ప్రామాణికంగా బిసిల రిజర్వేషన్లను 25 శాతం నుంచి 40 శాతంకు పెంచాలని,ముదిరాజ్,తెనుగ కులస్తులను బిసి-డి లోంచి బిసి-ఎ లోకి మార్చాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.సోమవారం జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సమాజంలో సామాజికంగా,విద్యాపరంగా వెనుకబడిన తరగుతలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు అమలుచేసి,వారి అభివృద్ధికి బాటలు వేసేందుకు భారత రాజ్యాంగంలో పేర్కొన్న రిజర్వేషన్ల ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందించేందుకు కమిషనర్లు వేసి,సిఫార్సులను అమలు చేస్తున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో వెనకబడిన కులాలు,అత్యంత వెనకబడిన కులాలకు జనాభా ప్రాతిపదిన రిజర్వేషన్లు అందకపోవడంతో రాజ్యాంగంలో పేర్కొన్న ఆర్టికల్ 15(14),ఆర్టికల్ 16(4) ప్రకారం సామాజికంగా,ఆర్థికంగా వెనకబడిన ప్రజలకు విద్యా,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు జనాభా ప్రాతిపదికన వెనకబడిన తరగతులకు రిజర్వేషన్లు ప్రస్తుతమున్న 25 శాతం రిజర్వేషన్లు 40 శాతానికి పెంచాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పకతప్పదన్నారు.కెఎన్ అనంతరామన్ కమిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిషన్ క్షేత్రస్థాయిలో సామాజికంగా,విద్యాపరంగా వెనకబడిన (షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగలు కాకుండా) 92 కులాలను గుర్తించి,నాలుగు వర్గాలుగా విభజించి,వెనుకబడిన తరగతులను విద్యాపరంగా వృత్తిపరమైన కళాశాలలతో విద్యాపరంగా వృత్తిపరమైన కళాశాలలతో పాటు ప్రభుత్వ సేవల్లో సైతం మొత్తంగా వెనుకబడిన తరగతులకు 30 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సిఫార్సు మేరకు వెనుకబడిన తరగతుల కమిషన్ 1970 రిపోర్టులోని 12వ భాగంలో పేర్కొనగా,అనంతరామన్ కమిషన్ సిఫార్సు చేసిన 30 శాతం రిజర్వేషన్ నుండి ప్రభుత్వం 5 శాతం రిజర్వేషన్లు తగ్గించి 25 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు చేపట్టిందన్నారు.ఈ మేరకు ప్రభుత్వ జీవో ఎంస్ నెంబర్ 1793 ను 1970న జారీ చేసిందని,తిరిగి 1980 ప్రాంతంలో సమాజంలోని బలహీన వర్గాలు,వారి జనాభా ప్రామాణికంగా రాష్ట్రంలో అమలు అవుతున్న 25 శాతం రిజర్వేషన్లతో సామాజికంగా బలహీనవర్గాలకు న్యాయం జరగబడ లేకపోవుటతో రిజర్వేషన్ పెంచవలసిన ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో ఉమ్మడి రాష్ట్రంలో వెనకబడిన తరగతుల కమిషన్ 1970 పేర్కొన్న రిజర్వేషన్ల అమలు పునఃసమీక్షించడంతో పాటు రాజ్యాంగంలో పేర్కొన్న ఆర్టికల్స్ 15(4),16(4) ప్రకారం రిజర్వేషన్లతో వెనకబడిన తరగతుల ప్రజలు సమాజికంగార,విద్యాపరంగా అమలువుతున్న రిజర్వేషన్లతో జరిగిన మార్పులు,రిజర్వేషన్ల అమలు ఏ మేరకు ప్రస్తుతమున్న రిజర్వేషన్లు కొనసాగించడం అవసరమో పరిశీలించి,సిఫార్సులు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1982లో మురళీధర్ రావు ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ నియమించిందన్నారు.ఈ ఏకసభ్య కమిషన్‌గా నియామకం చేయబడ్డ మురళీధర్ రావు కమిషన్ ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి బలహీన వర్గాలకు 25 శాతం రిజర్వేషన్లు 44 శాతం పెంచబడే మార్చుతూ జీవో ఎంఎస్ నంబర్ 15 ద్వారా 2009న ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ముదిరాజులను బిసి-ఏ కేటగిరిలో చేర్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా,తమ రిజర్వేషన్లు తగ్గిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ బిసి-ఏ లోని కొన్ని వెనకబడిన కులాల సంఘాల నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల చట్టం 1993 ప్రకారం ఇట్టి మార్పు చట్టవిరుద్ధమని అంటూ ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ 2009న హైకోర్టును ఆశ్రయించగా బిసి-ఏ కేటగిరిలో చేర్చడం నిలిపివేయగా ముదిరాజు కుల సంఘాల నాయకులు సుప్రీంకోర్టు ఆశ్రయించగా ముదిరాజులుసామాజిక,విద్యాపరమైన,ఆర్థిక స్థితిగతులు,ముదిరాజ్ జీవన విధానం,వృత్తి,కష్టాలను అధ్యయనం చేసి,వారి సామాజిక,విద్యాపరమైన అభివృద్ధి మెరుగుపడేందుకు ప్రత్యేక కేటాయింపులు,ఉన్న పరిధి,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న వెనకబడిన తరగతులకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు,ప్రైవేట్ ఉద్యోగుల వివరాలు సేకరించడంతో పాటు వెనకబాటు తనానికి కారణమైన అంశాలను వెనకబడిన తరగతుల కమిషన్ అధ్యయనం చేసి,నివేధిక సమర్పించాలని సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి సూచించగా జాబితాలోని బిసి-డి గ్రూప్ నుండి ముదిరాజ్ బిసి-ఏ జాబితాలోని బిసి-డి గ్రూప్ నుండి ముదిరాజ్ బిసి-ఏ జాబితాలో చేర్చేందుకు,బిసి జానాబా ప్రాతిపదికన ప్రస్తుతమున్న 25 శాతం రిజర్వేషన్‌ను కనీసం 40 శాతానికి పెంచడంతో సంబంధిత కేటగిరీల్లో రిజర్వేషన్లు పెరగడం బలహీన వర్గాలు,సమాజిక,విద్యాపరంగా వెనకబడిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలంటూ రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా వెనకబడిన తరగతుల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందించడం బాధ్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈటల ఇలాకాలో... గంగాడి దరఖాస్తు

**- హుజురాబాద్ టికెట్ కోసం ఇప్పటికి ఆరుగురు దరఖాస్తులు**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొద్ది నెలల్లో జరుగనున్న సాధారణ శాసనసభ ఎన్నికలలో భాగంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గ స్థానాలలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ శాసనసభ స్థానానికి అత్యంత ప్రాధాన్యతను బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, బిఎస్పి వామపక్ష పార్టీలు ఆచితూచి అడుగులు వేస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. ఇప్పటికే భారత రాష్ట్ర సమితి హుజురాబాద్ అభ్యర్థిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పేరును బిఆర్ఎస్ అధిష్టానం ప్రకటించగా, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పేరును రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు.. జగమెరిగిన బ్రాహ్మణునికి.. జంద్యం మేలా..? ముంజేతి కంకణానికి అద్దమేలా..? అన్నట్లుగా ఇక ఈటల రాజేందరేనని అనుకుంటున్న రాజకీయ తరుణంలో.. సమధర్మం పాటిస్తున్న భారతీయ జనతా పార్టీ అధిష్టానం పోటీ చేసే అభ్యర్థులు.. చిన్న అయిన, పెద్ద అయిన దరఖాస్తు చేసుకోవాలని పార్టీ ఆధేశించడం జరిగింది. దీనితో హుజురాబాద్ ఈటల ఇలాకాలో.. భారతీయ జనతా పార్టీ బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎబివిపి, ఆర్ఎస్ఎస్‌లో పుట్టి పెరిగిన బిజెపి నేత గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్ స్థానం నుండి బిజెపి టికెట్ తనకు కేటాయించవల్సిందిగా హైద్రాబాద్ బిజెపి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. దీనితో ఈటల రాజేందర్ ఇలాకాలో.. 2004 నుండి 20 సంవత్సరాల కాలంలో ఆరుసార్లు బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందగా, 2021 ఆక్టోబర్‌లో రాజకీయ సంక్షోభం వల్ల బిజెపి పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎప్పుడు ఈటల రాజేందర్ పోటీ చేసే హుజురాబాద్ స్థానం నుండి రెండోవ వ్యక్తి టికెట్ కోసం ఆశించలేదు. ఇప్పుడు జరగపోయే అసెంబ్లీ ఎన్నికలలో ఈటల రాజేందర్ బిజెపి అధిష్టానం ఆదేశిస్తే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై గజ్వేల్ నుండి పోటీ చేస్తానని ఆ మధ్యన ఈటల రాజేందర్ రాజకీయ సవాల్ విసరడంతో, ఈటల బయట అడుగుపెడితే హుజురాబాద్ స్థానం బిజెపి టికెట్ ఆశించే వారి సంఖ్య ఘననీయంగానే ఉంది. ఈ దశలో ఈటల రాజేందర్ హుజురాబాద్ స్థానం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేయడానికి జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి దరఖాస్తు చేసుకోవడం అంత ఆషామాషి పనికాదని, గంగాడి కృష్ణారెడ్డికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కె కిషన్‌రెడ్డి, జాతీయ బిజెపి కార్యదర్శి బండి సంజయ్‌ల ఆశీస్సులు ఉండడం మూలంగానే గంగాడి దరఖాస్తు చేసుకున్నాడని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. హుజురాబాద్ బిజెపి టికెట్ కోసం వీణవంక మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున రెడ్డికి హుజురాబాద్ టికెట్ ఇవ్వాలంటూ హైద్రాబాద్ బిజెపి కార్యాలయంలో రెండు రోజుల క్రితమే దరఖాస్తు చేసారు. కమలాపూర్‌కు చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన అడ్వకేట్, శనిగరం గ్రామానికి చెందిన మరో బిజెపి నేత, ఇప్పటికి ఆరుగురు అభ్యర్థులు హుజురాబాద్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు బిజెపి వర్గాలు పేర్కొంటున్నాయి. హుజురాబాద్ ఈటల రాజేందర్ ఇలాకాలో.. భారతీయ జనతా పార్టీ స్వయంగా బిఆర్ఎస్ పార్టీని డీ కొంటుందా..? అన్న విషయంపై సర్వత్ర చర్చలు జరుగుతున్నాయి. ఈటల రాజేందర్‌కు 20 సంవత్సరాలుగా పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన చరిశ్మా.. ఆయనకు ఉన్న వ్యక్తిగత సంబంధాల వల్లనే 2001 ఉప ఎన్నికలో ఆయన బిజెపి అభ్యర్థిగా గెలుపొందారని బిజెపి పార్టీకి పూర్తిగా అంత బలం లేదని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. హుజురాబాద్ బరిలో ఇప్పటికి కాంగ్రెస్, బిఎస్పి వామపక్ష పార్టీల అభ్యర్థుల పేర్లు ఖరారు కాకపోవడం, వారి బలబలాలు ఎంటో నియోజకవర్గ ప్రజానికానికి ఇంతవరకు తెలియవచ్చిన దాఖాలాలు లేవు. ఇది ఇలా ఉండగా హుజురాబాద్ స్థానం కోసం బిజెపి తరుపున టికెట్ ఆశిస్తున్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డికి 1992 నుండి హుజురాబాద్ డివిజన్‌లో విద్యార్థి సంఘ నాయకునిగా ఈ ప్రాంతంలో విధ్యార్థుల సమస్యలు, ఉపాధ్యాయుల నియామకాల కావలంటూ 1992-96 వరకు ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర ఉంది. కరీంనగర్ జిల్లా బిజెపి కన్వీనర్‌గా, తమిళనాడు రాష్ట్రంలో 5సంవత్సరాల పాటు ఫుల్ టైం బిజెపి సెక్రటరిగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన చరిత్ర అధిష్టానం వద్ద ఉంది. తెలంగాణ ఉద్యమ పోరాట సమయంలో బిజెపి పార్టీ చేసిన ఉద్యమంలో కృష్ణారెడ్డి చురుకైన పాత్ర పోషించారు. మూడు సార్లు జిల్లా ఉపాధ్యక్షునిగా 2020 జిల్లా బిజెపి అధ్యక్షునిగా కృష్ణారెడ్డి కొనసాతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అభ్యర్థి కావడంతో హుజురాబాద్ స్థానం కోసం బిజెపి రాష్ట్ర అధిష్టానం వద్ద తనదైన సిఫారసులను కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. నిజంగానే ఈటల రాజేందర్ హుజురాబాద్ గడప దాడితే గంగాడికి చాన్స్ ఉంటుందని, బిజెపి వర్గాలు వాపోతున్నాయి. ఏదిఏమైనప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో బ్రేకులు ఫేల్ అయిన కారులా దూసుకుపోతుంటే, బిజెపి పార్టీ నేతలు ప్రచారంలో సూర్యుని కిరణాల కోసం కొలనులో పూస్తున్న తామర పువ్వు విచ్చుకోవడానికి ఎదురుచేసినట్లు ప్రచారంలో వెనుకబడి ఉన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన జగిత్యాల విద్యార్థులు

**- 36 పథకాలు సాధించిన క్రీడాకారులు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 9,10 తేదిలలో నిర్వహించిన 33వ జాతీయస్థాయి కరాటే పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన 3000 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీకి చెందిన 20 మంది క్రీడాకారులు పాల్గొని 36 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే-డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు కటా, కుమితే (ఫైట్) సబ్-జూనియర్, జూనియర్,క్యాడేట్, సీనియర్ బాలుర విభాగాల్లో పాల్గొన్న జగిత్యాల క్రీడాకారులు మున్నా, సహర్షలు మొదటి స్థానంలో నిలవగా శృతి,లాస్యశ్రీ,సాయి చరణ్,ద్వితీయ స్థాయిలో స్నేహర్షిత, శ్రీజ, రిషిక, అక్షయ, మేధశ్రీ, అన్విత, అశ్వథామ, శ్రీచరణ్, అఖిల్, అగ్రణీత్, చైతన్య, చరణ్, అఖిలేష్, శమంత్, పలు పథకాలు సాధించినట్లు వివరించారు.పథకాలు సాధించిన విద్యార్థులను సిని హీరో సుమన్,చీఫ్ ఆర్గనైజేషన్ రాజు,కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ.శ్రీనివాస్, చైర్మన్ వసంత్‌కుమార్, సీనియర్ మాస్టర్ ఎం.లింగయ్య, జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్, అనంతుల కాంతారావు, నరేష్, తదితరులు అభినందించారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారించాలని నేడు రాష్ట్ర వ్యాప్త సమ్మె

**- యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఏం.సాయి ఈశ్వరి**



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నేడు చేపట్టనున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఏం.సాయి ఈశ్వరి పిలుపునిచ్చారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విదులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే మంత్రి సత్యవతి రాథోడ్‌కి ఐసిడిఎస్ కమీషనర్‌కి వినతిపత్రం సమర్పించినప్పటికి అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో సమ్మెకు పోవాల్సి వచ్చిందని తెలిపారు. అంగన్‌వాడీలకు ఉద్యోగం పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని, అలాగే పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలని, ప్రమాద భీమా సౌకర్యం, రూ.5లక్షలు ఇవ్వాలరి రిటైర్మెంట్ వయస్సు 60సం.లు నిర్ణయించాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అలాగే అంగన్‌వాడీలకు కళ్యాణలక్ష్మి, గృహలక్ష్మి, ఇతర ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని ఇతరత్రా సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేపడుతున్నామని ఇట్టి దర్నాను జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీదేవి, విజయలక్ష్మి, రాజమణి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, పలు ఫెర్టిలైజర్ షాపుల ఆకస్మిక తనిఖీ

**- మండల వ్యవసాయ అధికారి ప్రత్యూష**

**జూలపల్లి,ప్రభాతవార్త :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,పలు ఫర్టిలైజర్ షాపుల తనిఖీ,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,పలు ఫర్టిలైజర్ షాపుల్లో మండల వ్యవసాయ అధికారి ప్రత్యూష ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలో ప్రైవేటు సొసైటీ కలుపుకొని 97 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అనంతరం షాపులలో రికార్డులు తనిఖీ చేసి అధిక ధరకు ఎరువుల టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అనంతరం షాపులలో రికార్డులు తనిఖీ చేసి అధిక ధరకు ఎరువుల అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువులు అమ్మేటప్పుడు ఈపిఓఎస్ యంత్రం ద్వారా అమ్మకాలు చేపట్టాలని,డీలర్లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయాలని సూచించారు.



# ప్రజావాణి కార్యక్రమానికి 268 ఫిర్యాదులు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 268 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 268 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 268 ఫిర్యాదులను స్వీకరించగా అందులో కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 43, కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 26, తహసిల్దార్ గంగాధర కార్యాలయానికి 13, తహసిల్దార్ మానకొండూర్ కార్యాలయానికి 12, తహసిల్దార్ రామడుగు కార్యాలయానికి 10, తహసిల్దార్ వీణవంక కార్యలయానికి 9 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 155 ఫిర్యాదులను స్వీకరించడం



జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఇంచార్జ్ డిఆర్ఓ పవన్‌కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య చేతుల మీదులుగా ఈనెల 21న ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణను హైదరాబాదులోని అభినందన్ గ్రౌండ్ హోటల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఛలో ఢిల్లీ పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో ఈనెల తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అన్ని కకుల సంఘాలు బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టీ.రాజుకుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



చిగుర్ల శ్రీనివాస్, జాతీయ బీసీ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు గుంటీ స్వరూప, జాతీయ బీసీ మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు సుక్కళ గంగ భవాని, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా

# ముత్యం శంకర్ గౌడ్ నియామకం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం కార్యాలయంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ముత్యం శంకర్ గౌడ్‌ను నియమించినట్లు సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్, గౌరవాధ్యక్షులు గణగోని సత్యనారాయణ గౌడ్ సోమవారం తెలిపారు. గీత కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో సమస్యలపై ఎప్పటికప్పుడు అధిష్టానం దష్టికి తీసుకువస్తూ, ప్రతి గ్రామంలో, మండలంలో కమిటీలు వేస్తామని, నన్ను నియమించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు విరగోని పెంటయ్య గౌడ్,



రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మ్యడగోని బుచ్చయ్య గౌడ్, బుర్ర పరశురాం గౌడ్, గొడిశల రమేష్ గౌడ్, మంద వెంకన్న గౌడ్, పల్లెర్ల కొమురయ్య గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలి - జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఈనెల 18వ తేదినా ప్రారంభం కానున్న గణేష్ ఉత్స వాలకు,మిలాద్ ఉన్ నబి పండుగలకు సంబందించిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ,డిఎస్పీలు,సిఐలు అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సై లతో సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంల జరుపుకోనే అతిపెద్ద ఉత్స వాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ప్రజలు శాంతియుతంగా ఘనంగా జరుపుకోవాలన్నారు.గణేష్ ఉత్స వాలు ప్రణాళిక ప్రకారం జరగాలని,ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అదికారులకు సూచించారు.గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ఎస్సై లు,ఇన్స్ పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు.గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతి భద్రతల సమస్య రానివ్వద్దని,ఈవిషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.పోలీస్ అధికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని విధులు నిర్వర్తించాలన్నారు.డయల్ 100 కు వచ్చే కాల్స్‌ను ప్రత్యేక శ్రద్దతో పరిగణించాలన్నారు.సిసి టీవిలపై దృష్టి సారించాలని,విజిబుల్ పోలిసింగ్‌కు





ప్రాదాన్యత ఇవ్వాలని,సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని,మండపాల్లో డిజె ఏర్పాటుకు అనుమతి లేదని,మండపంలో రోజంతా కనీసం ఇద్దరు,వాలంటీర్‌లు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకొని మండపాల్లో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని,షార్ట్ సర్క్యూట్ జరగకుండా నాణ్యత గల వైర్లను ఉపయోగించాలని,పోలీస్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు వ్రాసి సంతకం పాయింట్ పుస్తకంలో చేస్తారని అన్నారు.సమస్యాత్మకంగా ఉండే ప్రాంతాల్లో బందోబస్తును పెంచాలని సూచించారు.శోభాయాత్రలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా చూడాలని క్రేన్స్,లైటింగ్స్,సిసిటివి,కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేయాలని అధికారులను సూచించారు.సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వదంతులను ప్రజలు నమ్మవద్దని,తప్పుడు పోస్టులపై నిఘా ఉంచామని,తప్పుడు వదంతులు వ్యాప్తి చేసే వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, డిఎస్పీలు రవీంధ్రకుమార్, వెంకటస్వామి, రవీంధ్రరెడ్డి, రఘునందన్, డివి రంగారెడ్డి,ఎస్బీ,సిసిఎస్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.




## అంగన్వాడీలు టీచర్లు, సహాయకులు సమ్మె విరమించాలి

**- జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** అంగన్వాడీ టీచర్లు, సహాయకులు సమ్మె విరమించాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి కోరారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని ఆమె సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీలు అత్యవసరమైన సేవల పరిధిలోకి వస్తాయని, అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, శిశువులకు ప్రతిరోజూ పోషకాహారం తప్పక అందించాల్సి ఉంటుందని తెలిపారు. సిబ్బంది సమ్మె విరమించి విధుల్లో చేరాలని కోరారు. టీచర్లు, ఆయాలు వారి సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, ప్రభుత్వంతో పాటు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు అంగన్వాడీల ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఆమె వెంట కరీంనగర్ రూరల్ సీడీపీఓ సబిత ఉన్నారు. సమ్మె కారణంగా అంగన్వాడీ సేవల్లో ఎలాంటి అంతరాయమూ లేదని ఎం.సరస్వతి తెలిపారు. జిల్లాలో 721 మంది అంగ్వాడీ టీచర్లకు గానూ 166 మంది, 668 సహాయకులకు గానూ 145 మంది సమ్మెలో ఉన్నారని వివరించారు.

# వెల్దిలో ఉచిత వైద్య శిభిరం



**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11 :** మండల పరిధిలోని వెల్ది గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కమిటీ హాల్ భవనం వద్ద వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని సోమవారం నిర్వహించారు. వెల్ది గ్రామంలో ఇటీవల డెంగ్యూ జ్వరంతో రుద్రవరం అజయ్ అనే యువకుడు మృతిచెందిన విషయం తెలుసుకున్న జిల్లా అధికారులు గ్రామంలో వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మిసాయికుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గుంతల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వెల్ది గ్రామంలో వారం రోజుల పాటు వైద్య శిభిరం కొనసాగుతుందన్నారు. ఉచిత వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో దోమల నివారణకు స్ప్రే చేపించినట్లు తెలిపారు. ఈ వైద్య శిభిరాన్ని ఎంపీఓ రాజేశ్వర్‌రావు సందర్శించి గ్రామంలో ఎంతమందికి జ్వరాలు వచ్చాయని, ప్రజలందరికీ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రుద్రవరం పద్మాప్రభాకర్, వార్డు సభ్యులు రవీందర్, కుమార్, డాక్టర్ బియాబాని, పంచాయతీ కార్యదర్శి సంపత్, వైద్య సిబ్బంది జెబేర్, ఏఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి వైస్ చైర్మన్‌గా మునిందర్



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** పెరిక కుల రాజకీయ ఐక్యతా, పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి చైర్మన్ ముట్టినెని వీరయ్య ఎర్రంశెట్టి మునిందర్‌ను పెరిక కుల రాజకీయ ఐక్యతా, పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి వైస్ చైర్మన్‌గా నియమించడం జరిగిందని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్ కార్యక్రమాల నిర్వహణను చురుకుగా పాల్గొని కార్పొరేషన్ సాధనకు కారకులు కాగలరని సూచించారు.

# సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**- బిజెపి విధానాలను తిప్పి కొట్టాలి**

**- సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జమ్మికుంటలో వార్షికోత్స వాల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సెప్టెంబర్ 10 నుండి తెలంగాణ విలీనమైన సెప్టెంబర్ 17 వరకు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్స వాలు నిర్వహించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటి నిర్ణయించిం దన్నారు. రాజకీయాల కోసం సెప్టెంబర్ 17న బిజెపి పావుగా వాడుకోవడం శోచనీయమని అన్నారు. దొడ్డి కొమురయ్య ప్రాణార్పణతో మొదలైన సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా హైదరాబాద్ రాజ్యం ఇండియన్ యూనియన్ లో విలీనమైం దన్నారు. రాచరికం అంతమయ్యేం దుకు వరకు పోరాటం కొనసాగిం దని, దున్నే వాడే భూమి నినాదంతో పోరాటం కొనసాగించారన్నారు. కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా పెద్ద ఎత్తున సాగిన చారిత్రాత్మక పోరాటమన్నారు. అంతటి మహత్తరమైన పోరాటానికి మతం రంగు పులిమేందుకు మతోన్మాదులు ప్రయత్నిస్తు న్నారన్నారు. తెలంగాణ ప్రజల మధ్య మతపరమైన విభజన సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తునన గుంటనక్కలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్, పార్టీ జిల్లా కమిటి సభ్యులు వెల్మరెడ్డి రాజిరెడ్డి, జోన్ కమిటి సభ్యులు జక్కుల రమేష్, బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, గుండేటి వాసుదేవ్, రావుల ఒడెలు, సిరికొండ మధునయ్య, పుట్టపాక రాజేందర్, మారేపల్లి కిరణ్, పుల్లా కరుణాకర్, దగడు సాయి, సాగర్, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరుడు బొమ్మకంటి బ్రహ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- నియోజకవర్గ ఇంచార్జీ**

**అప్పాల చక్రపాణి**

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ అమరుడు బొమ్మకంటి బ్రహ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విశ్వ బ్రహ్మణ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ అప్పాల చక్రపాణి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నిరుపేద విశ్వబ్రహ్మణ కులానికి చెందిన బ్రహ్మయ్య తెలంగాణ ఉద్యమంలో 2001 నుండి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. రాస్తారోకో లో, రైల్ రోకోలో పాల్గొన్నాడు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సమీప బంధువు అయిన బ్రహ్మయ్య ఆయన సిద్ధాంతాలకు ఆకర్షితుడై తెలంగాణ వీర అభిమానిగా మారాడు. నర నరాల్లో తెలంగాణ ఉద్యమ ఉద్రేకం రక్తంలో ఉప్పొంగి తెలంగాణ ఉద్యమకారుడు 11.01.2007 తెలంగాణ ఉద్యమ కారులు ఆత్మార్పణం చేసుకుంటున్న దృశ్యాలను టీవీల ద్వారా చూసి ఒక తెలంగాణ రాదు రానివ్వరు అని మనస్థాపం చెంది గుండెపోటుకు గురై మృతి చెందాడు. అప్పుడు అన్ని పత్రికలు వార్త కథనాలు ప్రచురించాయి. 23.01.2007 తెలం గాణ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రథసారధి అయిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి లెటర్ పంపించారు.



అమరుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి భక్తుడు, శివ లింగం అందు చేత పోస్టుమార్టం నిర్వహించలేదు. తెలం గాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరుని గురించి ఎన్నోసారుల్ల సిఎంకి దరఖాస్తు పెట్టిన అధికారులు వచ్చి ఎంక్వైరీలకే పరిమితమైంది. ఇప్పటికైనా అమరుని కుటుంబానికి ఆర్థిక సహాయం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించి అమ రుని కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు.

# ప్రశాంతంగా వినాయక నవరాత్రులు జరుపుకోవాలి

**- ఉత్సవ కమిటీలకు.. దిశ నిర్దేశం**

**- అడిషనల్ డిసిపి లక్ష్మినారాయణ**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అడిషనల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్, కేశవపట్నం మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ నెల 18వ తేది నుండి జరపతలపెట్టిన గణేష్ నవరాత్రి ఉత్స వాలు, ఉత్స వ కమిటీల ఆధ్వర్యంలో పోలీస్ నిబంధనలకు లోబడి ప్రశాంతంగా నవరాత్రులు జరుపుకోవాలని కరీంనగర్ అడిషనల్ డిసిపి లక్ష్మినారాయణ సూచించారు. సోమవారం హుజురాబాద్ ఎసిపి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయా మండలాల ఉత్స వ కమిటీల ప్రధాన నేతలు, మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు డిసిపి ఆధ్వర్యంలో డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి లక్ష్మినారాయణ మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో వినాయక మంటపాల వద్ద ఎక్కడ విద్యుత్ తీగలు లేకుండా స్థలాలు ఎంచుకోవాలని విద్యుత్ లైన్‌కు దూరంగా మంటపాలను ఏర్పాటు చేసుకోవాలని, మంటపాలలో ఏర్పాటు చేస్తున్న అలంకరణలకు విద్యుత్ శాఖ అధికారులచే అనుమతి పొందాలని డిసిపి ఆదేశాలు జారీ చేసారు. ప్రతి వినాయక మంటపాలలో ఉత్స వ కమిటీ పకడ్బంది రక్షణ వలయం ఏర్పాటు చేసుకుని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి వినాయక మంటపం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని డిసిపి ఆధేశాలు జారీ చేసారు. ఏ గ్రామంలో కూడా వినాయక మంటపాల వద్ద డిజె సౌండ్స్ ఏర్పాటు చేయరాదని పోలీసులు ఆధేశాలు జారీ చేసారు. మంటపాలు ఏర్పాటు చేసి విగ్రహాలు ప్రతిష్టించింది మొదలుకుని, నవరాత్రులు ముగిసి నిమజ్జనం అయ్యే వరకు ఉత్స వ కమిటీలదే పూర్తి బాధ్యత అని, అడిషనల్ డిసిపి లక్ష్మినారాయణ అధేశాలు జారీ చేసారు. హుజురాబాద్ ఎసిపి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ వినాయకునికి భక్తితో కూడిన పూజలు ఎంత అవసరమో.. ఎలాంటి గొడవలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్స వ కమిటీలు బాధ్యతగా తీసుకుని, మంటపాలు ఏర్పాటు చేయాలని, ప్రశాంత వాతావరణం కల్పించడం అంత అవసరమని, ఎవరు పోలీస్ నిబంధనలు ఉల్లఘించిన చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉత్స వ కమిటీలకు ఎసిపి జీవన్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్సిపల్ చైర్మన్ గందె రాధిక, తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, ఆర్డివో రాజు, సిఐలు బి రమేష్, బి రమేష్, సంతోష్, కిషోర్‌లతో పాటు డివిజన్ పరిధిలోని ఉత్స వ కమిటీల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర బిఆర్ఎస్ నేత బోయినపల్లి వినోద్‌కుమార్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని రజక వాడలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేత కొలిపాక సుధాకర్ కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నేత బోయినపల్లి వినోద్‌కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. సుధాకర్ కుటుబాన్ని ఆదుకుంటామని, వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సుధాకర్ కుమారులను బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కొలిపాక రవి, మహేష్, యాదగిరిలతో సుధాకర్ పార్టీకి చేసిన సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, రజక సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ, పార్టీ నేతలు విజయ్‌కుమార్, తాళ్లపెల్లి శ్రీనివాస్, కల్లెపల్లి రమాదేవిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



# నూతన అధ్యక్షులను సన్మానించిన కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలో సోమవారం నూతనంగా ఎన్నికైన పలు మండలాల అధ్యక్షులను కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మండల అధ్యక్షులు పుల్లూరి సదానందం, జమ్మికుంట టౌన్ అధ్యక్షులు సుంకరి రమేష్, వీణవక మండల అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్ లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు మాట్లాడుతూ.... మా ఎన్నికకు సహకరించిన పిసిసి తెలంగాణ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డికి, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌కి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ కి, జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ కి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మకర్ రెడ్డికి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి కి అదే విధంగా మాకు సహకరించిన మండల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులకు మా కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో హుజురాబాద్ గెలుపు కోసం అందరిని కలుపుకుని పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మల్యాల మండల కేంద్రంలో సోమవారం అంగన్‌వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సంద్భంగా బ్లాక్ చౌరస్తా వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు దీక్ష శిబిరంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు పర్మనెంట్ చేసి, కనీస వేతనం 26వేలు అందజేసి ఉద్యోగ భద్రత ఇతర సదుపాయలన్నింటిని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం నాయకులు కటకం రజిత, శోభారాణి, మమతతో పాటు నాయకులు పాల్గొన్నారు.

**- సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు....**

కాగా దీక్ష శిబిరాన్ని మల్యాల కాంగ్రెస్ నాయకులు సందర్శించి ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, ఎస్‌సి సెల్ నాయకులు శనిగరపు తిరుపతి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కటకం వినయ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో సోమవారం ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో చేరారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సట్ల మొగిలి, కేతిరి సతీష్, కేతిరి మహేష్, సల్పాల కరుణాకర్, చొప్పరి సది, చిలుము రమేష్, బొనగాని రమేష్, గడ్డం రవీందర్, మండల సమ్మయ్య, గడ్డం అశోక్, సల్పాల ఒదెలు, పంజాల మోహన్, ఎస్.కె. అఫ్జల్, ఒడ్నాల రాజగట్టు, ఎస్.కె. ఫిరోజ్ తదితరులు చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారికి మంథని ఎమ్మెల్యేదుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ కుమార్, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస , మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్ తదితరులున్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి పాలనలో విసిగిపోయిన ప్రజలు

- కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం
- పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి పాలనలో ప్రజలు విసిగిపోయారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 3వ డివిజన్ న్యూ పోరట్‌పల్లికి చెందిన మాజీ బిజెపి దళిత మోర్చ కార్పొరేషన్ అధ్యక్షులు మెరుగు లింగమూర్తి, మాజీ బిజెవైఎం కార్పొరేషన్ ఉపాధ్యక్షులు ముస్కె బినేష్ వారి మిత్ర బృందం ఎన్టీపీసీ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.ఆసిఫ్ పాషా, 3వ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే గడిచిన తొమ్మిదేళ్ల నుంచి రాష్ట్రంలో, రామగుండంలో తెరాసా పాలన పూర్తిగా అవినీతిమయం అయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేద ప్రజలకు న్యాయం జరిగిందని, అందువల్లనే కాంగ్రెస్ పార్టీలో భారీ స్థాయిలో చేరికలు జరుగుతున్నాయని, తెరాసా అవినీతి పాలనను, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రతీ గడపకు చేరేలా ప్రతీ ఒక్కరూ విస్తృతంగా ప్రచారం చేయాలని, రానున్న ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని



అన్నారు. పార్టీలో చేరిన వారిలో మెరుగు మహేష్, మెరుగు శ్రీనివాస్, మెరుగు పోశం, జుమ్మిడి శ్రీనివాస్, మెరుగు వినోద్, అనురాగ్, సాయికుమార్, రాహుల్, అభిషేక్, అనుముల శ్రీకాంత్, కాల్వల వంశీ, గజ్జల రమణ తదితరులున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహంకాళి స్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరసింహా రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు ముచ్చుకుర్తి రమేష్, కంది ఆంజనేయులు, సురేష్, అనిల్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## మచ్చుపేటలో మెగా హెల్త్ క్యాంప్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో సోమవారం మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 112 మందిని పరీక్షించి, 9 మంది జ్వర పీడితులుగా గుర్తించామనితెలిపారు. వారు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై సూచనలు చేశారు. అదేవిధంగా వారి రక్త నమూనాలను సేకరించి, ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. అంతేగాకుండా డెంగ్యూ, మలేరియా, ప్లేట్ లెట్స్ సంబంధించిన టెస్ట్‌లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్య క్రమయంలో ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపిఓ వేణుమాధవ్, హెచ్ఈవో నర్సింహ రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి లావణ్య, దీప్తి, శోభారాణి, పుష్పలత, ఆశా వర్కర్స్ లత, రజిత, కల్పన, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సబ్ డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రమౌళి, సర్పంచ్ సతీష్ తదితరులున్నారు.

## మంథని ఎమ్మెల్యేకు సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన మొదటి సారిగా మంథని వచ్చిన ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును సోమవారం మంథని క్యాంప్ కార్యాలయంలో ముత్తారం మండల ఓబిసి సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్, పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాలువాతో సత్కరించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడివెనుక ప్రసాద్, జంబోజు రాఘవచారి, గోస్కుల రాజు, గోస్కుల రాకేష్, దొమ్మటి రాజేందర్ తదితరులున్నారు.

## నేడు పోతుగల్ పిహెచ్‌సిలో ఆరోగ్య మహిళా కార్యక్రమం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మంగళవారం రోజున ప్రారంభించనున్నట్లు డాక్టర్ బత్తుల గీతాంజలి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య సేవలు, ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు, నిరంతరం రెఫరల్ సౌకర్యాన్ని కల్పిస్తామని అన్నారు. మహిళల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మండలంలోని మహిళలందరూ వినియోగించుకొని సద్వినియోగ పరుచుకోవాలని, మహిళలు ఆరోగ్యంతో ఇంటింటా సౌభాగ్యంతో ఉండాలని డాక్టర్ గీతాంజలి కోరారు.

## ఒక్కసారి అవకాశమివ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఒక్కసారి అవకాశమివ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండం ప్రజలను కోరారు. రామగుండం కార్పొరేషన్ 1వ డివిజన్‌లో హాత్ సే హాత్ జోడో యాత్ర చైర్మన్ కార్పొరేటర్ ఎండి. ముస్తాఫా ఆధ్వర్యంలో సోమ వారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం ప్రజలు ఎంతో మందికి అవకాశం కల్పించారని, వారు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేశారని, ఈసారి తనకు అవకాశం కల్పిస్తూ రామగుండం ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని అన్నారు. ఇక్కడ పాలకులు కేవలం స్వార్థం కోసం చూస్తున్నారే తప్పా రామగుండం అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న తనకు ఒకసారి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొద్దుల శంకర్, ఈదునూరి హరిప్రసాద్, ఈసంపల్లి అంజుల్, నస్రీన్ బేగం, రషీద్‌తోపాటు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో అభివృద్ధి



చేస్తామని, గ్రామాల్లో అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌లు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ మాదిగ కుల సంఘానికి మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో రూపాయలు మూడు లక్షల రూపాయలు మంజూరు కాగా, ఈ పనులకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. మరిన్ని నిధుల మంజూరు కూడా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్యం గౌడ్, సిరికొండ శ్రీను, చిర్రం తిరుపతి, మార్త సత్తయ్య, బత్తుల కమలాకర్, లింగంపల్లి వెంకటి, రాజయ్య, రాజు, అర్జున్ తదితరులున్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమాలపై రాజకీయ పార్టీలకు అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త.

త్వరలో జరిగే సాధారణ ఎన్నికల ఎన్నికల ప్రవర్తన నియమాలపై వివిధ రాజకీయ పార్టీల నాయకులకు చందుర్తి తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్, నియమాలపై తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ అశోక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీ వారు తప్పకుండా ఎన్నికల కోడ్‌ను పాటించాలని అన్నారు. ఎన్నికల నియమాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య, అన్ని పార్టీల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## గణపతి మంటపాలకు అనుమతి తప్పనిసరి

-ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గణపతి మంటపాలకు అనుమతి అప్పనిసరిగా తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట సీఐ కె. శశిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల స్థాయి మండపాల నిర్వహకులతో స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. శాంతియుత వాతావరణంలో ప్రతీ ఒక్కరు గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. గణపతి ఉత్సవాలకు డీజే అనుమతి లేదని, మంటపాల వద్ద ప్రమాధం జరుగకుండా బ్యారికేళ్లతో నీళ్ల వసతి కల్పించుకోవాలని సూచించారు. మద్యం సేవించి మంటపాల వద్ద ఉండకూడదని, మంటపాల వద్ద భక్తి పాటలనే ఆలపించాలన్నారు. మంటపాల వద్ద ఏలాంటి సంఘటనలు జరిగిన ఆయా మంటపాల నిర్వాహకులే బాధ్యులవుతారని హెచ్చరించారు. సమావేశంలో పోలీస్ సిబ్బందితో పాటు మండలానికి

# మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం

రామడుగు ప్రభాతవార్త:



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుని కక్షపూరితంగా తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయించారని నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ చొప్పదండి నియోజక వర్గఇంచార్జీ జంగం అంజయ్య ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు సంబంధం లేని పాత కేసును అంటగట్టి ఎఫ్ఐఆర్‌లో తన పేరు లేకున్నా కావాలని సిఐడిని అడ్డం పెట్టుకుని అధికార అండతో అరెస్టు చేయించి గత మూడు రోజులుగా చంద్రబాబు నాయుడును ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగే పరిస్థితిని తెలుగు ప్రజలు గమనిస్తున్నారని చంద్రబాబును జైలుకు పంపడంతో తెలుగుదేశం పార్టీకి మరింత మైలేజి పెరిగిందని అన్నారు. తెలుగు ప్రజలసంక్షేమం కోసం చంద్రబాబు నాయుడుఅనునిత్యం కృషి చేశారని ప్రజా స్వామ్యంలో ఇదొక చీకటి రోజని తెలిపారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరించుకోని బేషరతుగా చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని అన్నారు. లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, మండల పార్టీ అధ్యక్షులు అమిరిశెట్టి సుధాకర్, కరీంనగర్ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోలుమాల సదానందం, పార్లమెంటు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కోరె గట్టయ్య, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు పూరెల్లగోపాల్ గౌడ్, మండల పార్టీ జనరల్ సెక్రటరీ వెంకటేష్ గౌడ్, వార్డు మెంబర్ జవ్వాజి కాంతయ్య, గంటే మునిందర్, పూరెల్లమనోజ్, గుర్రం శ్రీకాంత్, మిరియాల సంపత్ రెడ్డి, గోదారి కనకయ్య, వద్దాల అంజయ్య పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం

సైదాపూర్, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య, ఎంపిపి ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చందా శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఒరుగంటి దేవేంద్ర, సింగిల్ విండో అధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి లు అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి మండల శాఖ అధ్యక్షులు సోమారపు రాజయ్య, ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ సమన్వయ కర్తలు బిల్లా వెంకట్ రెడ్డి, చంద శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో సమన్వయ కమిటీలు వేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎలబోతారం, రాములపల్లి, గుజ్జులపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కోయడ రాజేందర్, భామండ్ల రాములు, కొమురయ్య అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... గడపగడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. సైనికుల్లా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌ను మూడోసారి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు రాష్ట్రానికి చేసింది ఏమి లేదని, వాళ్ళ భోగస్ మాటలు నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రల్లో అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని, వాళ్ళు రేపు



మనల్నీ కూడా మోసం చేయడానికి వస్తారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుతుందని తెలిపారు.

# వీణవంక మండల రంగస్థల కళాకారుల నూతన కమిటి ఎన్నిక

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల తెలంగాణ రంగ స్థల కళాకారుల నూతన కమిటిని ఆదివారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు జిల్లా అధ్యక్షులు వంగ సుధాకర్ సోమవారం తెలిపారు. అధ్యక్షునిగా మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన లడే సంపత్ రావు, ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన పత్తి సమ్మిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఆయన తెలిపారు. మా ఎన్నికకు సహకరించిన ప్రతి వ్యక్తికి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారి మొబైల్ ఏటిఎం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మొబైల్ ఏటిఎం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, బ్యాంక్ మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ.... ఈ మొబైల్ ఏటిఎం ప్రతి సోమవారం అందుబాటులో ఉంటుందని, ఈ మొబైల్ ఏటిఎం ప్రతి సోమవారం రావడానికి కృషి చేసిన జోనల్ మేనేజర్ సిహెచ్ లక్ష్మణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ఏటిఎం ను ఖాతాదారులతో పాటు ప్రజలందరూ వినియోగించుకోవాలని వారన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఏటిఎం అందుబాటులోకి రావడంతో హర్షం వ్యక్తం చేసి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, బ్యాంక్ మేనేజర్

# సర్వాయిపాపన్న గీతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పల్లెర్ల కొమురయ్య

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడి పల్లి గ్రామానికి చెందిన గీతకార్మికుడు పల్లెర్ల కొమురయ్య ను సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్ నియామకపు ఉత్తర్వుల కాపీని సోమవారం కొమురయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా నూతన సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పల్లెర్ల కొమురయ్య మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలు అప్పజెప్పిన సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులకు నాతోటి నాకు సహాయ సహకారాలు అందించిన గీతా కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కి రాష్ట్ర, జిల్లా నాయకుల ఆదేశాలను పాటిస్తూ నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# నూతన గృహ ప్రవేశానికి హజరైన యుప్ టివి అధినేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి తమ స్వంత ఖర్చులతో నూతన గృహాన్ని నిర్మించుకోగా సోమవారం ఏర్పాటు చేసుకున్న ప్రవేశ కార్యక్రమానికి యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డిలు హాజరై పూజల్లో పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- సిఐ గోపతి రవీందర్

చొప్పదండి ప్రభాతవార్త:




మండలంలోని ప్రజలందరూ ప్రశాంత వాతవరణంలో పండగలను జరుపుకుని సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని సిఐ గోపతి రవీందర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో వినాయక చవితి, మిలుద్ ఉన్‌నబి పండగలు ఉన్నందున మత పెద్దలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ రెండు పండగలను ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు మత పెద్దలు సహకరించాలని కోరారు. అవాంచనీయ సంఘటనకు తావు లేకుండా పండగలను జరుపుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో పలు హిందూ, ముస్లీం మతాల పెద్దలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు శ్రీ క్రిష్ణవేణి విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని శ్రీ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో ఎస్. శ్రీ వత్సవ్, జి. స్నికిత ఎంపి కైనట్లు తెలిపారు. వీరు జగిత్యాల జిల్లాలో ఈనెల 30 న నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వీరిని కరస్పాండెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ లింగారావు, ఇంచార్జీలు మేడి శంబయ్యలు ప్రత్యేకంగా అభినందించారు.

# ఈ నెల 13న కెడిసిసి బ్యాంక్ ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.

ఈ నెల 13న ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ సమీపంలో కెడిసిసి బ్యాంక్ ప్రారంభోత్సవం జరుగుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, జాతీయ సహకార సంఘం అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు హాజరవుతారని, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

దేవాలయాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఆసిఫాబాదన ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలంలోని కాప్రి గ్రామంలో నూతన హనుమాన్ ఆలయం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 5లక్షలతో ఆలయంలో షెడ్డు నిర్మాణానికి కొబ్బరి కాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, స్థానిక సర్పంచ్ కోట్నాక గిరిజ తీర్థన్ రావు, ఎంపిటిసి సత్రవేణి మల్లేష్, సర్పంచ్‌లు భీమేష్, శ్రీనివాస్, భక్తులు, గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## యాదవులు ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

– కరీంనగర్ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడిని సత్కరించిన మిరాల భాస్కర్ యాదవ్

తంగళపల్లి, ప్రభాతవార్త :

యాదవులు ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని రాజన్న సిరిసిల్ల జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని జిల్లా యాదవ సంఘం కార్యాలయంలో కరీంనగర్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడుగా ఇటీవల నియామకమైన సత్యనారాయణ యాదవ్‌ను జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాజన్న ప్రసాదం అందజేసి జిల్లా యాదవ సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్



యాదవ్ మాట్లాడుతూ యాదవుల అభివృద్ధికి, చైతన్యానికి యాదవ సంఘం నాయకులు కృషిచేయాలని పేర్కొన్నారు. అలాగే పార్టీలకతీతంగా వివిధ పదవుల్లో ఉన్న యాదవ సంఘం నాయకులు యాదవులందరూ సమిష్టిగా చేయూతనందించాలని కరీంనగర్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లకు ఆహ్వానించి ఘనంగా సత్కరించిన జిల్లా యాదవ సంఘం నాయకులకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అంబటి సంతోష్ యాదవ్, తంగళపల్లి మండల గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, జిలాల యాదవ సంఘం నాయకులు ఆత్మకూరి చంటి యాదవ్, మోతే మహేష్ యాదవ్, జడల శ్రీనివాస్ యాదవ్, తొట్ల రాములు యాదవ్, ప్రశాంత్ యాదవ్, వేణు యాదవ్, ఎల్లం యాదవ్, చంద్రం యాదవ్, లచ్చయ్య యాదవ్, కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము ఔదార్యం

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన దబే ్బట లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని ఎంపిటిసి బైరినేని రాము పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. సాయం అందించిన ఎంపిటిసి రాముకు దబ్బెట లచ్చయ్య కుటుంబ సభయులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి శ్యాగ దేవేందర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అనిల్, యూత్ అధ్యక్షులు భిక్షు బాలరాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం

నిడమనూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో తిరుగుతూ ప్రజల మధ్యనే ఉన్న 73 సంవత్సరాల వృద్ధుడు చంద్రబాబునాయుడు అని, అర్ధరాత్రి నిద్ర లేపి రెండు రోజుల పాటు విచారణ పేరిట వేధించి జైలుకు పంపడం జగన్ ప్రభుత్వ నియంత ధోరణిని తెలియజేస్తుందని విమర్శించారు. తక్షణమే చంద్రబాబునాయుడు మీద పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకుని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల పార్టీ అధ్యక్షులు పాత్రబోయిన సైదయ్య, తెలుగు యువత రాష్ట్ర కకార్యదర్శి కంచర్ల వెంకన్న, హాలియా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వేముల రామస్వామి, బుజ్జ రవి, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు ఉన్నం పెద్ద నారాయణ, కట్టా నర్సింహారావు, రావిళ్ల భాస్కర్, మేక సత్తిబాబు, తూంపాటి నాగబాబు, కెవిఆర్ చౌదరి, ఎడ్లపల్లి అచ్యుతరామయ్య, ఆంజనేయులు, ములకల జమాల్, నామాల శ్రీనివాస్, నామాల చౌదరి, నామాల నరసింహమూర్తి, జంపాల అప్పయ్య, నల్లమోతు చంద్రం, దుప్పలపూడి శివప్రసాద్, గల్ల శేఖర్, భాస్కర్, పలుగూరి సైదులు, మేడికొండ రవికుమార్, కరుటూరు శంకర్, మల్లెని సుబ్బారావు, తమ్మిన భాస్కర్, నెక్కంటి రాము, కొంపల్లి సైదయ్య, గుడిత సుబ్బారావు, కుంటిగొర్ల శ్రీనివాస్, దొడ్డ ప్రసాద్, పోలగోని లక్ష్మయ్య, సుంకరవల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్లకు సంఘీభావం

– అక్రమ అరెస్టులను ఖండించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల ఆశావర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్ తరలివెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించగా వారిని పోలీస్ స్టేషన్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆశావర్కర్లను నియమించడం జరిగిందన్నారు. ఆశావర్కర్ల డిమాండ్ల సాధనకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆశావర్కర్లను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వారి సేవలను గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆశావర్కర్ల డిమాండ్ల సాధనకు అండగా ఉంటుందన్నారు. సంఘీభావం తెలిపేందుకు ప్రవీణ్‌తో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, మండల ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ శ్రీకాంత్‌గౌడ్, రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, ఎస్సీ సెల్ అధ్యక్షులు పురుసాని నాగరాజు, బిసి సెల్ ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని రాస్తారోకో

నాంపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిజెవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానుక వెంకటరెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. గిరిజన గ్రామాలకు సంబంధించి బడుగు బలహీనవర్గాలకు సంబంధించిన నిరుపేద విద్యార్థులు ఉన్నటువంటి మండలంలో ఇలాంటి సందర్భాల్లో ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులు ఎదురై చదువులకు దూరం అవుతున్న విషయాన్ని ప్రభుత్వం ఇకనైనా గుర్తించాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రానున్న రోజుల్లో బిజెవైఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణతో ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, వల్లపు కోటేష్, కోశాధికారి చింతల శేఖర్, కార్యవర్గ సభ్యులు జక్కల శివ, నాంపల్లి శివ, ముదిగొండ సైదులు, కలగొని గణేష్, పంగ శేఖర్, పెందోట శ్రీకాంత్, ముక్కముల మహేష్.మొండికార్ సంతోష్, అంజలి, కృప తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

… …రేణికుంట్ల రాజశేఖర్

దేవరకొండ,11సెప్టెంబర్,ప్రభాతవార్త:



బాలికల విద్యతోనే అక్షరాస్యత సాధ్యమన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కస్తూరిబా బాలికల విద్యాలయాలు సత్ఫలితాలు అందిస్తున్నప్పటికీ అందులో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు చాలీచాలని వేతనాలు ఇస్తూ ప్రభుత్వం శ్రమదోపిడికీ గురి చేస్తుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం దేవరకొండ మండల అధ్యక్షుడు రేణికుంట్ల రాజశేఖర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం మండలంలోని కొండభీమనపల్లి పరిధిలోని పెంచికల్ పహాడ్‌లో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మండల సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడారు.కెజిబివి ఉపాధ్యాయ ఉద్యోగులకు బేసిక్ పే ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయడంతోపాటు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళలకు వారాంతపు సెలవులు, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, నగదు రహిత వైద్యం అందించాలని ,కెజిబివిలో ప్రత్యేకంగా వార్డెన్ పోస్టులు నియమించాలని రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ మండల నాయకులు, కెజిబివి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరతి బోనాల ఉత ్సవాలు స్థానిక సర్పంచ్ మల్గ బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.సర్పంచ్ స్వయంగా డప్పులు వాయించి అందరికీ ఉత్సాహం కల్పించారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో కుల పెద్ద కుర్మ చీర యాదయ్య, ఛలోజి దేవరి లచ్చయ్య, కుల పెద్దలు, బంధువులు, గ్రామ మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంథని వార్త

# మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా అయిలి ప్రసాద్

## వర్కింగ్ ప్రసిడెంట్‌గా బూడిద శంకర్

మంథని - ప్రభాతవార్త

గత కొద్దిరోజులుగా ఖాళీగా ఉన్న మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మండలంలోని వేంపాడ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయిలి ప్రసాద్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ ఠాకూర్ ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నియామాక పత్రాన్ని అందించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా నాగారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బూడిద శంకర్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా నియమితులైన అయిలి ప్రసాద్, బూడిద శంకర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికకైన అయిలి ప్రసాద్, బూడిద శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెల్లటంతో పాటు మంథని నియోజకవర్గంలో శ్రీధర్‌బాబు గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుతామనాత్నరు. మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను కలుపుకొని బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలను ఎండడగుతూ కాం గ్రెస్‌పార్టీ విజయం కోసం



కృషిచేస్తామన్నారు. కాగా తమకు పదవులు రావటానికి సహకరించిన ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, శ్రీనుబాబుకు, జిల్లా అద్యక్షునితో పాటు సహాకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, కిసాన్‌సెల్ జిల్లా ఛైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ పెండ్రి రమసురేష్‌రెడ్డి, గోటికార్ కిషన్, అధికార ప్రతినిధి తొకల మల్లేష్, డిసిసి మహిళా కార్యదర్శి అయేషా ఫాతిమా ఆరిఫ్, అనంతరం వారు కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి అంబేడ్కర్ విగ్రహానికి, శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి బాణసంచా కాల్చారు.

# ఎన్నికల మేనిఫెస్టో కమిటి ఛైర్మన్‌గా నియమితులైన శ్రీధర్‌బాబును ఘన సన్మానం

మంథని - ప్రభాతవార్త

త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కా ంగ్రెస్ పార్టీ మేనిఫోస్టో కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును సోమవారం క్యాంపు కార్యాలయంలో కాం గ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. మంథని, రామగిరి, ముత్తారం మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఘనగంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు నాయకత ్వంలో రూపకల్పన చేయనున్న మేనిఫెస్టో తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు అన్నారు. ఈ కార్య క్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మంథని మండల అద్యక్షుడు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, ముతా ్తరం అధ్యక్షుడు



బాలాజి, జిల్లా కిసాన్‌సెల్ ఛైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, డిసిసి మహిళా కార్యదర్శి అయేషా ఫాతిమా ఆరిఫ్‌తో పాటు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీద్వారనే బహుజనులకు అన్నివిధాలుగా న్యాయం జరుగుతుంది

## ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

బహుజనులకు కాంగ్రెస్ పార్టీద్వారనే అన్నివిధాలుగా న్యాయం జరుగుతుందని ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ముత్తారం, రామగిరి మండలాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులకు కేవలం కాంగ్రెస్ పార్టీలోనే న్యాయం జరుగుతుందని గ్రహించి వారు కాంగ్రెస్ అధికార పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని వారిని ఆదరిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపేధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పేరుతో ప్రజా ధనాన్ని కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు



దోచిపెడుతుందని వారు ఆరోపించారు. అదేవిదంగా పేదలందిరికి రేషన్‌కార్డులు ఇవ్వలేని ప్రభుత్వం అందరికి కడుపునిండా అన్నం ఏవిధంగా పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాద్యక్షుడు చొప ్వరి సదానందం, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య పాల్గొన్నారు.

# రాజా బహుదూర్ వెంకట్రామిరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి

## - జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

నిజాం కాలంలో కానిస్టేబుల్ నుండి ఐజీ వరకు ఎదిగి ఎంతోమంది విద్యార్థుల ఉన్నత చదువులకు చేయూతనందించిన రాజాబహుదూర్ వెంకట్రామిరెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీ ఛైర్మన్ పుట్ట మదు అన్నారు. సోమవారం మంథని పట్టణంలో నిర్మించిన రెడ్డి సంక్షేమ భవనంతో పాటు అక్కడే ఏర్పాటు చేసిన రాజా బహుదూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పేదవిద్యార్థులందరికి హైదరాబాద్ లాంటి నగగరంలో వసతీ గృహాలను ఏర్పాటు చేసి వారికి విద్యను అందించిన గొప్పవ్యక్తి అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరుసేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అదేవిధంగా తాను కూడ తన తల్లిపేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత హైదరాబాద్‌లో మంథని నియోజకవర్గంనకు చెందిన పేదవిద్యార్థులకు ఉచితంగా హాస్టల్ వసతిని కల్పిస్తానన్నారు. నాగారం గ్రామానికి చెందిన శశిరత్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి ఎలక్ట్రికల్ ట్రాక్టర్‌ను తయారు చేయగా ఆతనిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, రెడ్డి సంఘం అధ్యక్షుడు ఎంఎస్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది మాదాడి ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లో చేరిన

## ఎక్లాస్‌పూర్,గాజులపల్లి గ్రామస్థులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని ఎక్లాస్‌పూర్, గాజుపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు నాయకులు సోమవారం జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజగృహాలో జరిగిన కార్యక్రమంలో జడ్పీఛైర్మన్ వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత ్వం చేస్తున్న అభివృద్ది కార్యాక్రమాలు, మంథని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి తాము బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పుట్టమధును గెలిపించుకునే విధంగా తాము కృషిచేస్తామాన్నరు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, స్తానిక సర్పంచ్ చెన్నవేన సదానందం, ఎంపిటిసి పెండ్రి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శంకర్‌లాల్, ఎల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులందరు బిజెపిలోకి రావాలి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమ కారులను బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివిధాలుగా మోసం చేసిందని ఉద్యమకారులందరు భారతీయ జనతాపారీ ్టలోకి రావాలని బిజెపి ప్రభుత్వంలో వారికి పూర్తిస్తాయిలో అండదండలు ఉంటాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు బిజెపిలోచేరగా వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాటా ్లడుతూ తెలంగాణలో ఉద్యమకారులను బిఆర్ఎస్ పార్టీ వాడుకొని వదిలేసిందని బిజెపి పార్టీలోవారికి తగిన గౌరవం దక్కుతుందన్నారు. బిఆర్ఎస్‌లోతెలంగాణ ద్రోహులకు పదవులు ఎమ్మెల్సీలు ఇచ్చారని ఆయన అన్నారు.అదేవిధంగా మంథని నియోజవర ్గంలో కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పారీ ్టకి ఓట్లు అడిగే హక్కులేదన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ముడతనపల్లి ప్రభాకర్, తాటికొండ లింగయ్యలతోపాటు వారి అనుచరులకు పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ ్యక్షుడు వీరబోయిన రాజేందర్,అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్, ఎడ్ల సదాశివ్, రేపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల దీక్ష శిబిరానికి మద్ధతు తెలిపిన టిఎల్‌పి



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎస్సీ వర్గీకరణ, 6వేల రూపాయల పెన్షన్ కోసం 3వ రోజు దీక్షలో వికలాంగుల దీక్ష శిబిరాన్ని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ సోమవారం సందర్శించి, మద్ధతు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఎంఆర్‌పిఎస్ మున్సిపల్ కన్వీనర్ ముల్కల శ్రావణ్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర నాయకులు కన్నూరి ఓదెమ్మ మాదిగ, విహెచ్‌పిఎస్ నాయకులు కల్లుకోట రాజేందర్, ఎస్‌కె.ఫారూఖ్, ఎస్‌డి.గౌస్, ఎస్‌కె.సర్వర్, కాసిపేట గోపాల్, ఎండి.నవాబ్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

డబుల్ బెడ్ రూం ఇండ్లపై రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మౌనం వీడాలంటూ సుల్తానాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు డబుల్ బెడ్ రూం ఇండ్ల దరఖాస్తుదారులతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. సుల్తానాబాద్ మండలంలోని ప్రతీ ఒక్క ఊరు నుంచి ఎంత మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు అవసరమో వారిని గుర్తించి 2500 పైగా దరఖాస్తుదారులతో కలిసి పద్మనాయక కల్యాణ మండలం నుంచి తహవీల్దార్ వరకు ర్యాలీగా వెళ్లి, తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి, అనంతరం మండలంలోని 2500 మంది పైచిలుకు దరఖాస్తులను తహశీల్దార్ అందజేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ గత 9 ఏళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం ఎదురు చూసిన లబ్ధిదారుల ఆశలు ఫలించలేదని అన్నారు. గత ఎన్నికల హామీలలో డబుల్ బెడ్ రూంలు మంజూరు చేస్తామని చెప్పి పేద ప్రజలను మోసం చేశారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేస్తామని, దళిత గిరిజనులకు రూ.6లక్షలతోపాటు ఇంటి నిర్మాణానికిస్థలం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, సుల్తానాబాద్ జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, అంతటి పుష్పలత అన్నయ్యగౌడ్, చిలుక సతీష్ బాబు, వేగోళం అబ్బయ్య గౌడ్, ఊట్ల వరప్రసాద్, దన్నయక దామోదర్ రావు, గోపగాని సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, కల్వాల శ్రీనివాస్, బిరుదు సమత కృష్ణ, మేకల పోచయ్య, మిసా లక్ష్మి సత్యనారాయణ, మండల రమేష్, కల్లెపల్లి జానీ, ఆరె సంతోష్, సుధాకర్ రెడ్డి, చింతల సునీత రాజు, దున్నపోతుల రాజయ్య, నిషాత్ రఫీక్, కుమార్ కిషోర్, కాల్వల శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, శేఖర్, కోడి కనకయ్య, సిద్ధ తిరుపతి, దున్నపోతుల మధు తదితరులున్నారు.

# ధర్మపురి వార్త

## రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆడబిడ్డగా ఆశీర్వదించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆడబిడ్డగా ఆశీర్వదించాలని కందుల సంధ్యారాణి కోరారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 సిహెచ్‌పి కార్మికులను ఆమె సోమవారం కలిశారు. భవిష్యత్‌లో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకై, కార్మిక సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా మీ కోసం నిరంతరం పోరాడుతానని అన్నారు. కార్మికుల కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తిగా మమ్మల్ని గెలిపించినట్లయితే కార్మికులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంపల్లి రవి, కొప్పుల రాజేశం, రాములు, రాంచందర్, రమేష్, మహేందర్, సురేష్, బాబు, శంకర్, రవి, లింగయ్య, రాజేశం, సదానందం, సుదర్శన్, మల్లేష్, రాజు కుమార్, చంద్రయ్య, రామస్వామి తదితరులున్నారు.

## వృత్తి విద్య కోర్సులకు పరీక్షల నిర్వహణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ, పెంచికల్‌పేట మహిళలకు నిర్వహించిన వృత్తి విద్య కోర్సులకు ఆర్జీ 2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి హైస్కూల్‌లో ఈ నెల 13న బుధవారం ఉదయం 10గంటలకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏరియా జిఎం ఎల్‌వి.సూ ర్యనారాయణ తెలిపారు. సింగరేణి సేవా సమితి, ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ వారి ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్‌కు సంబంధించిన కోర్సులు నేర్చుకున్న యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ, పెంచికల్‌పేట మహిళలు అందరూ సకాలంలో తప్పకుండా హాజరు కావాలని అఫిషియేటింగ్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. పరీక్షలు రాయని వారు సర్టిఫికేట్లను కోల్పోతారని తెలిపారు

## మెరిట్ స్కాలర్ షిప్ చెక్ అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3లో మోటార్ మెకానిక్‌గా పని చేస్తున్న వెన్నం సురేష్ కుమారుడు సాయి సందీప్‌కు సంబంధించిన 2022-23 విద్యా సంవత్సరానికి గాను సింగరేణి యాజమాన్యం మంజూరు చేసిన ట్యూషన్ ఫీజు రియంబర్స్‌మెంట్ రూ.10వేల చెక్‌ను ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ సోమవారం అందజేశారు. నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన సాయి సందీప్‌ను ఉన్నత చదువులు చదివి కంపెనీకి, తల్లిదండ్రులుగా మీకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన కోరుకున్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, అఫిషియేటింగ్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి అనిల్‌కుమార్ తదితరులున్నారు.

## ఆశా కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



సోమవారం రోజున చిగురుమామిడి మండల ఆశ కార్యకర్తలు నిర్వహింప తలపెట్టిన ఛలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమంలో పాల్గొనవల్సి ఉండగా చిగురుమామిడి మండల పోలీసులు ముందస్తుగా అక్రమ అరెస్టు చెయ్యడం బాధాకరమని ఆశ కార్యకర్తల జిల్లా యూనియన్ సంఘ ప్రధాన కార్యదర్శి మారెల్ల శ్రీలత అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అని కూడా చూడకుండా తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శాంతియుత పోరాటం ద్వారా సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు చెయ్యడం తెలంగాణ రాష్ట్రంలో నిషేదమా అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టు వలన చాలా ఇబ్బందులు పడ్డామని, నిద్ర లేకుండా, కాలకృత్యములు తీర్చుకునే అవకాశం లేకుండా, బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి సకాలంలో మందులు అందకపోయేసరికి తీవ్ర అవస్థలు ఎదుర్కోవల్సి వచ్చిందని శ్రీలత ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమతో వెట్టిచాకిరి చేయించుకుంటూ, సరిపడు వేతనం ఇవ్వకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా ఆశ కార్యకర్తల కుటుంబాలను చిన్నా భిన్నం చేసి వేడుక చూస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశల సమస్యల పట్ల స్పందించి సత్వరమే న్యాయం చేయాలని కోరుతున్నారు. అరెస్టు అయిన వారిలో యూనియన్ మండల అధ్యక్షురాలు పద్మ, ప్రధాన కార్యదర్శి శోభ, నాయకులు అంజలి, లక్ష్మి, స్వరూప, పుశ్ప, సునీత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## అక్కరాజుకు ఆత్మీయ సన్మానం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



పోతుగల్ ఎఎంసి చైర్మన్‌గా అక్కరాజు శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పీట్ల రాంగోపాల్ అక్కరాజుకు ఆత్మీయ సన్మానం చేశారు. శాలువాతో సత్కరించి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి బిడ్డగా రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగి కెటిఆర్ మన్ననలు పొందిన వ్యక్తి శ్రీనివాస్ అని కొనియాడారు. కెటిఆర్ ఆదేశాల మేరకు ఎఎంసి పదవీ చేపట్టి పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు బాధ్యతగా ఏది అప్పజెప్పిన స్వీకరించి, కట్టుబడి ఉండే నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శంకర్, విద్యాధర్, తోట ధర్మేందర్, కంచం శ్రీనివాస్ తదితరులున్నారు.

## కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంను సక్సెస్ చేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఈనెల 13 బుధవారం భారత జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకుల,కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొను నేపథ్యంలో సోమవారం సభ సక్సెస్ కోసం చల్‌గల్ మ్యాంగో మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిదులు,కారకర్తలు,పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరిగతిన పరిష్కరించండి





**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు అదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 55 దరఖస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వర పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారిగా స్వీకరించి వాటి పరిష్కరానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజవాణి వస్తున్న ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తు లిఖిత పూర్వకంగా వివరణ అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్,అర్‌డివో అనంద్‌కుమార్, మధుసూదన్, జడ్పిసిఈవో గౌతం రెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం ప్రాదాన్యత ఇస్తోందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్,రెవిన్యూ అదనపు కలెక్టర్ బిఎస్ లత,సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.వివిధ సమస్యలపై ప్రజావాణికి విచ్చేసిన ప్రజల నుండి 25 ధరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుంచి కష్టపడి తమ సమస్యలపైన వినతులను ఇవ్వడానికి ప్రతీ సోమవారం కలెక్టరేట్‌కి ప్రజలు వస్తుంటారని ఆయా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఎల్లప్పుడూ వివిధ శాఖల అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ అన్నారు.క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటు గ్రీవెన్స్‌లో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించే విషయంలో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ద కనబరుస్తున్నారన్నారు.ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణికి వచ్చే ప్రజల పట్ల జిల్లా యంత్రాంగం ఎప్పుడు సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు.ఈ ప్రజావాణిలో సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్‌కి ఎంపీగా కొనసాగే అర్హత లేదు

**- సర్దార్ రవీందర్ సింగ్**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బండి సంజయ్‌కి ఎంపీగా కొనసాగే అర్హత లేదు అని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయస్థానాల మీద బండి సంజయ్‌కి గౌరవం లేదు అని, ఎన్ని సార్లు హాజరు కావాలని చెప్పిన తప్పించుకుని తిరుగుతున్నాడని, అందుకే కోర్ట్ జరిమానా వేసిందని, న్యాయ వ్యవస్థ మీద నమ్మకం లేని సంజయ్ వెంటనే ఎంపీ పదవీ రాజీనామా చేయాలని అన్నారు. కార్పొరేటర్ నుండి బండి సంజయ్‌ది బ్లాక్ మెయిల్ బతుకే అని, పార్లమెంట్ సభ్యుడిగా, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా అతను డబ్బులు కలెక్షన్ చేసినందుకే అతను రాష్ట్ర అధ్యక్షుడిగా తొలగించారని అన్నారు. ఎంపీగా గెలిచిన తరువాత కోర్ట్ కేసు వేసి గ్రానైట్ వాళ్లపై ఫిర్యాదులు చేసి వారి దగ్గర పెద్ద మొత్తంలో వసూళ్లు చేసి రాజీ పడ్డిన చరిత్ర బండి సంజయ్‌ది అన్నారు. మళ్ళీ ఓట్లు కోసం సంజయ్ ప్రజల ముందుకు వస్తే యువకులు, మహిళలు, రైతులు వారిని తరిమికొడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం లేని వాళ్ళుకూడ ఎమ్మెల్యే టికెట్‌కి అప్లికేషన్ చేస్తారని, కాంగ్రెస్ పార్టీ దరఖాస్తులు అమ్ముకునే దుస్థితికి చేరిందని అన్నారు. ఎన్నికలు రాగానే కలెక్షన్ సెలెక్షన్ ఎలక్షన్ అనే పద్ధతి కాంగ్రెస్ కొనసాగుతుందన్నారు. సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ కాగానే కార్పొరేటర్‌కి రాజీనామా చేద్దామని అనుకున్న కానీ సిఎం వద్దన్నారని తెలిపారు. మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా అన్నప్పుడు మోడీకి భారత్ అనే పేరు ఎందుకు గుర్తుకు రాలేదని, కేసీఆర్ ముందు చూపుతోనే భారతీయ రాష్ట్ర సమితి అని పెట్టడంతో ఇప్పుడు ప్రధాని భారత్ అని పేరు అంటున్నాడని విమర్శించారు. తను ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌లో బిసి బంద్, మైనార్టీ బంద్ గురించి జిల్లా కలెక్టర్‌ని కలిసి మాట్లాడుతాను అని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, పెండ్యాల మహేష్, కెమసారం తిరుపతి, మేకల చంద్రశేఖర్, కర్రె శ్రీనివాస్, రాము, మజీద్, యాసిన్, తివారీ, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుంట శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని కలెక్టర్‌కు వినతి



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని కుంట శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని ఆల్ఇండియా ఫార్వర్డు బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.చొప్పదండి పట్టణంలోని సర్వేనెం. 301ని చూపించి సర్వేనెంబరు 300 ప్రభుత్వ కుంట శిఖంలో అక్రమ రిజిస్ట్రేషన్‌లను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు జిల్లా కమిటి ఆద్వర్యంలో ఆదారాలతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండిలోని సర్వేనెంబరు 301లో 65 గుంటల భూమిని ఎలాంటి లె అవుట్, పర్మిషన్ లేకుండా, సుడా అనుమతి లేకుండా డిటిసిపిఒ అనుమతి కూడా లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ పట్టా భూమి పక్కనే ఉన్న సర్వేనెంబరు 300లో ప్రభుత్వ కుంట శిఖం భూమిని దాదాపు 30 గుంటలకు పైగా కబ్జా చేసి పట్టా భూమి సర్వేనెంబరు 301 గా వేసి అక్రమంగా శిఖం భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. ఆల్ ఇండియా ఫార్వర్డు బ్లాక్ జిల్లా నాయకులు కె. బద్రినేత సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం హర్షనీయం

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బాల బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం హర్షణీయమని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి జగిత్యాల జిల్లా నుండి క్రీడా పాఠశాలకు ఎంపికైన 8 మంది విద్యార్థిని,విద్యార్థులకు కలెక్టర్ పథకాలు,శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలలో నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది,జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించే విధంగా శిక్షణలు ఇప్పించి ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు చేపట్టామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పాఠశాలకు 100 సీట్లు ఉండగా,జగిత్యాల జిల్లాలోని వివిధ మండలాల నుండి 8 మంది క్రీడాకారులు హకీంపేట్,కరీంనగర్,అదిలాబాద్‌లలోని క్రీడా పాఠశాలలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.నాల్గొవ తరగతి బాలుర విభాగంలో నాగిశెట్టి చైతన్య,గోరుమంతుల శ్రీకేష్,పదం సాహిత్ పటేల్,బాలికల విభాగంలో పొలాస అలకానంద,5వ తరగతి బాలికల విభాగంలో పల్లపు సౌమిత, కావ్యశ్రీ, ఇందపల్లి హకీంపేట్ అల్లూరి సంస్కృతి, విజ్ఞానిరెడ్డి, మామిడిపెల్లి సాహితీలు ఎంపిక అయ్యారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా.కె.రవికుమార్, జిల్లా అధికారులు, ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ టార్గెట్ కమిటీ సమీక్ష

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో కార్పొరేట్ టార్గెట్‌కమిటీ అధికారుల బృందం జిఎం కార్పొరేట్ ఓసిపి డివిఎస్.సూర్యనారాయణ రాజు, జిఎం కార్పొరేట్ సిపిపి జె.రమేష్, జిఎం కార్పొరేట్ సర్వే పిఎస్‌కె.రవి, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్‌లతో ఆర్జీ 1 ఏరియా వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులతో 2024-25 సంవత్సరం సాధించాల్సిన వార్షిక ప్రణాళిక, వార్షిక బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఏజంట్స్ బానోతు సైదులు, చిలుక శ్రీనివాస్, జిడికె 5 ఓసిపి పివో చంద్రశేఖర్, ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, సర్వే అధికారి ప్రభాకర్, గనుల మెనేజర్స్ నెహ్రు, రమేష్‌బాబు, అనిల్ గబాలే, తిరుపతి తదితరులున్నారు.



# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** బాధితులకు సత్వర న్యాయం చేయాడానికి గ్రీవెన్స్‌డే కార్యాక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యాక్రమంలో ప్రజల నుండి 18 దరఖాస్తులను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భూతగాదాలు అస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం నిబందనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే పిర్యాధులు ఏమేరకు పరిష్కరం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షంచుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలంది ఉస్తున్నామన్నారు. ప్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పి తెలిపారు.



